నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

మంగళవారం
7 మే 2024
పేజీలు 12

ప్రకాశం
బాపట్ల





### సూపర్ సిక్స్ పథకాలు పేదలకు వరం
### సైకో జగన్‌ను ఇంటికి సాగనంపుదాం
### సైకిల్ గుర్తుకు ఓటెయ్యండి, ఒంగోలును అభివృద్ధి చేసుకుందాం
### 14, 15 డివిజన్‌లో దామచర్ల జనార్ధన్ రోడ్‌షోకు ప్రజలు బ్రహ్మరథం

# కూటమి గెలుపు అభివృద్ధికి మలుపు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఒంగోలు నగరంలోని 14, 15వ డివిజన్లలో ఎన్డీయే కూటమి అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్ రోడ్ షో నిర్వహించారు. జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, ఒంగోలు నియోజకవర్గ బిజేపి కన్వీనర్ యోగయ్య యాదవ్‌లతో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. అడుగడుగునా పార్టీ శ్రేణులు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలు పేదలకు వరం అన్నారు. కూటమి ప్రభుత్వం



అధికారంలోకి రాగానే పేదరిక నిర్మూలనే లక్ష్యంగా అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలకు శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రత్యేక ప్రణాళిక ద్వారా ఒంగోలు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి నెంబర్ వన్ స్థానంలో నిలుపుతానని హామీ ఇచ్చారు. మే 13న జరిగే ఎన్నికల్లో ప్రజలందరూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా, ఎంపి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డిని గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు, వివిధ డివిజన్ ల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



### ప్రజల భూములు కాజేసేందుకే
# ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్

### చట్టం అమలుకు జగన్‌రెడ్డి తొందరపాటు ఎందుకో?
### జగన్‌రెడ్డికి ఓటు వేస్తే భూములకు రక్షణ కరవు
### కలవకూరు ఎన్నికల ప్రచారంలో గొట్టిపాటి రవికుమార్

అద్దంకి, మేజర్‌న్యూస్: ప్రజల భూములను కాజేసేందుకే జగన్ రెడ్డి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను తీసుకు వచ్చారని కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మండలంలోని కలవకూరు గ్రామం లో ఉమ్మడి కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ఇంటింటా ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఇప్పటి వరకూ బిజేపీ రాష్ట్రాలతో సహా ఏ రాష్ట్రం ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ అమలు చేయలేదని మరి ఆ చట్టం చేయడానికి జగన్‌రెడ్డికి అంత తొందర ఎందుకో అన్నారు. ప్రజల భూములు కబ్జా చేసేందేకే జగన్‌రెడ్డి ప్రభుత్వం లాండ్ టైట్లింగ్ చట్టం తెచ్చాడని తెలిపారు. ఎన్నికల్లో ప్రజల్ని మోసం చేయడానికి ఈ చట్టానికి ఇంకా మార్గదర్శకాలు ఇవ్వలేదని నాటకాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. దేశంలో ఏ రాష్ట్రం చట్టం చేయక ముందే ఇక్కడే చట్టం ఎందుకు చేశారో జగన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. లాండ్, శాండ్, వైన్, మైన్, గంజాయి, డ్రగ్స్, ఎర్రచందనం, రేషన్ బియ్యం కొల్లగొట్టడం ద్వారా రూ. 8 లక్షల కోట్లు స్వాహా చేశారన్నారు. ఈ పాపపు సొమ్మును భూముల్లోకి తరలించడానికి సివిల్ కోర్టులు అడ్డంకిగా ఉన్నాయని, కోర్టుల రక్షణను తొలగించడానికే రెవెన్యూ అధికారులకు సివిల్ కోర్టుల అధికారాలను కట్టబెడుతూ లాండ్ టైట్లింగ్ చట్టం తెచ్చారన్నారు. జగన్ మోహన్‌రెడ్డికి ఓటు వేయడమంటే మన భూ హక్కుల్ని, మన ఆస్తి హక్కులపై అధికారాల్ని పూర్తిగా వైకాపా నాయకులకు కట్టబెట్టినట్లే అవుతుందన్నారు. మన ఆస్తులకు మనం యజమానులుగా ఉండాలంటే వైకాపా ప్రభుత్వాన్ని, జగన్‌ను ఓడించాలని, మన భూములకు రక్షణ ఉండాలంటే తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి, చంద్రన్నను ముఖ్యమంత్రినిగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. టిడిపి, జనసేన, బిజెపి నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



12 లో...

## తాగు, సాగునీటి కష్టాలు తీరుస్తా



12 లో...

## బాపట్లలో స్పీడ్ పెంచిన వేగేశన

# సైకిల్ గుర్తుకు ఓటు వేసి నిన్ను నువ్వు రక్షించుకో: హరి కుమారి





బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్ : బాపట్ల నియోజకవర్గంలో మహిళల ఉన్నతి, ఔన్నత్యం కోసం బాబు ని మళ్లీ రప్పిద్దాం అనే కార్యక్రమం కమ్మ కళ్యాణ మండపంలో ఘణంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు. బాపట్ల నియోజకవర్గ టీడీపి బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ సతీమణి హరికుమారి మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు మహా శక్తి పథకం కింద అనేక ప్రయోజనాలు చేకూర్చేలా తల్లికి వందనం పేరిట ప్రతి పేదింటి బిడ్డలు చదువుకునేలా సంవత్సరానికి ఇంట్లో చదువుకుంటోన్న ప్రతి బిడ్డకీ పదిహేను వేల రూపాయలు అందించే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ మాత్రమే అని అన్నారు. గడచిన ప్రభుత్వంలో మహిళలపై ఎన్నో అరాచకాలకు లోనయ్యారని ఆరాచక పాలనకు చరమగీతం పాడదామని మహిళా అభ్యున్నతి కోసం పాటు పడే చంద్రబాబుని మళ్లీ ముఖ్యమంత్రిని చేసేవరకూ ప్రతి మహిళా ఈ వారం రోజులు కష్టపడి పనిచేయాలన్నారు. బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యేగా వేగేశన నరేంద్ర వర్మని, బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ ఎంపీగా తెన్నేటి కృష్ణ ప్రసాద్ ని గెలిపించి మన ప్రాంత అభివృద్ధిలో భాగం కావాలని ఆమె మహిళా లోకానికి పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ ప్రొఫెషనల్ వింగ్ రాష్ట్ర పార్టీ, ప్రెసిడెంట్ తేజస్విని మాట్లాడుతూ ఆడపిల్లలు ఇంటికే పరిమితమైన రోజుల్లో చంద్రబాబు నాయుడు ప్రోద్భలంతో ప్రతి ఆడపిల్ల చదువుకుని గొప్ప గొప్ప స్థాయిల్లో ఉన్నారన్నారు, స్కూల్ కి వెళ్లే ఆడపిల్లలకు సైకిళ్ల పంపిణీ మొదలు ఇప్పుడు సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా మహాశక్తి పథకం ద్వారా పద్దెనిమిదేళ్లు దాటిన మహిళలకు నెలకు 1500 రూపాయల ఆర్థిక సహాయం, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, మహిళలకు సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇచ్చేందుకు తెలుగు దేశం పార్టీ అన్ని ఏర్పాట్లను చేసిందన్నారు. ప్రతి ఒక్కరూ చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రి గానూ, నరేంద్ర వర్మ ని ఎమ్మెల్యే గానూ,తెన్నేటి కృష్ణ ప్రసాద్ ని ఎంపీగా చేసే వరకూ శక్తి వంచన లేకుండా పని చేయడమే కాకుండా, ఇంటింటికీ తిరిగి సైకిల్ గుర్తుపై ఓటేసి తద్వారా బాపట్ల అభివృద్ధితో పాటు, రాష్ట్రాభివృద్ధిలో భాగం కావాలని పిలుపునిచ్చారు. బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ టీడీపి, జనసేన, బీజేపీ కూటమి ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణ ప్రసాద్ సతీమణి శిరీష ఈ సందర్భంగా మాట్లాడుతూ సంకీర్ణ కూటమి తోనే మహిళా సాధికారత సాధ్యమని చంద్రబాబు నాయుడు సారధ్యంలో రాష్ట్రాభివృద్ధితో పాటు రాష్ట్రంలో ప్రతి ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు అలాంటి విజన్ గల బాబు పిలుపు మేరకు రాజకీయాల్లో కొచ్చిన వేగేశన నరేంద్ర వర్మ ని ఎమ్మెల్యేగా గానూ, తన భర్తయిన బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ టీడీపి, జనసేన, బీజేపీ కూటమి ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణ ప్రసాద్ ని ఎంపీగా గెలిపించాలని మహిళలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం జగన్మోహనరెడ్డి సభకు తరలివెళ్ళిన కార్యకర్తలు



నగరం, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఎన్నికల పర్యటనలో భాగంగా సోమవారం రేపల్లె వచ్చిన సందర్భంగా స్థానిక ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య నేతృత్వంలో వందలాది మంది కార్యకర్తలు నగరం పరిసర ప్రాంతాల నుంచి వెళ్ళారు. వందలాది ద్విచక్రవాహనాలు, ఆటోలు, కార్లలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలి వెళ్ళారు.

## కదిరి బాబురావు వ్యవసాయ విద్యార్థుల జాతీయసేవా కార్యక్రమం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కదిరిబాబురావు వ్యవసాయ కళాశాలలో నాలుగవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు జాతీయ సేవాపథకం కార్యక్రమంలో భాగంగా రెండవరోజు ఆదివారం శీలంవారిపల్లె గ్రామంలో పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామంలోని కోదండరామస్వామి దేవస్థానం, కదిరి బాబురావు మంచినీటి ప్లాంట్, ప్రాథమిక పాఠశాల, రహదారులను పరిశుభ్రం చేసి బ్లీచింగ్ చల్లారు. అనంతరం గ్రామస్థులతో మాట్లాడుతూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అదేవిధంగా మూడవరోజు సోమవారం గ్రామంలో పండ్లతోటల పెంపకం కూరగాయలసాగు గురించి అవగాహన కల్పించి అనంతరం కూరగాయలు ఆకుకూరల విత్తనాలు గ్రామస్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల డీన్ డాక్టర్ యన్.త్రిమూర్తులు, యన్‌యస్‌యస్ ప్రోగ్రాం ఇంచార్జి డాక్టర్ యస్.జనార్దన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఎన్డీఏ కూటమి ప్రభుత్వంతో రాష్ట్రాభివృద్ధి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ, టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమం కోసం టిడిపి ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలని బిజెపి నాయకులు అన్నారు. ప్రజా సంక్షేమానికి ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలపై కనిగిరి నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కె.వి.రమణయ్య, మండల బిజెపి అధ్యక్షుడు ఇండ్ల వెంకటసత్యం ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని పెదగోగులపల్లి, వెంగనగుంట పంచాయతీల్లో విస్తృత ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో బిజెపి నాయకులు ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాలు ఎన్డీఏ కూటమి మ్యానిఫెస్టోతో పేదప్రజలు ఆర్థిక సంక్షేమం అభివృద్ధి చెందడానికి ఉపయోగ పడుతుందని అంతేకాకుండా వివిధ వర్గాల అభ్యున్నతికి ప్రత్యేక నిధులు మంజూరు చేయనున్నట్లు రాష్ట్రంలో రామరాజ్యం స్థాపనకు ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడటానికి టీడీపీ యంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డిలను ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని రాష్ట్రంలో అవినీతి దోపిడీ ఆరాచక మాఫియాల వైసీపీ ప్రభుత్వానికీ చరమగీతం పాడాలని టిడిపిని గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ముత్తుముల సమక్షంలో బాషా చేరిక



కంభం, మేజర్‌న్యూస్: పట్టణంలో వైసీపీకి భారీ షాక్ తగిలింది. గిద్దలూరు ఎన్డీయే కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో కంభం పట్టణ మాజీ సర్పంచ్, ముస్లిం మైనార్టీ సీనియర్ నాయకులు స్టార్ బాషా వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి టిడిపి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో కంభం పట్టణంలో గిద్దలూరు నియోజకవర్గ ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న అశోక్ రెడ్డి కి మరియు ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డికి అత్యధిక మెజార్టీ వచ్చేందుకు కృషి చేస్తామన్నారు. అలాగే కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు, ముస్లిం మైనారిటీ నాయకులు, అభిమానులు భారీగా పాల్గొన్నారు.

# పుట్ట సుబ్బరావమ్మకు నివాళులర్పించిన తాండ్ర



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్ : ఇటీవల వేటపాలెం మండలం అక్కాయ పాలెం దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన పోతు రాజు కొత్త పాలెం గ్రామానికి చెందిన మాజీ సైనికుడు పుట్టా ఆది శేష రెడ్డి మాతృమూర్తి సుబ్బరావమ్మ చిత్ర పటానికి బాపట్ల లోని మాజీ సైనికులతో కలిసి నివాళులు అర్పించి మాజీ సైనికునీ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపిటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు. కార్యక్రమంలో ఎంపిటీసీ తాండ్ర మాట్లాడుతూ దేశ సేవలో తరిస్తూ దేశ రక్షణ కోసం పోరాడటానికి ఒక అత్యుత్తమమైన సైనికుడిని అందించిన ఒక మహాతల్లి సుబ్బరావమ్మ అనుకొని రీతిలో రోడ్డు ప్రమాదంలో మరణించటం చాలా బాధాకరం అని తెలియజేసీ వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు, బక్కా రామకృష్ణా రెడ్డి, చలికొండ వెంకట కృష్ణా రావు, మర్రి వీరాస్వామి, ఎస్బిఐ శ్రీనివాసరావు, బక్కా చంద్ర శేఖర్ రెడ్డి, రాంప్రసాద్ రెడ్డి, వెంకట కృష్ణా రెడ్డి, కొలసాని వేణు, కోకి ధర్మా రెడ్డి, బసివి రెడ్డి మొదలగు మాజీ సైనికులు పాల్గొన్నారు.

# రాబోయే ఎన్నికల్లో టీడీపీకి పట్టంకట్టబెట్టండి



నగరం, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో ఎవరి భూములు వారికే చెందాలంటే రాబోయే ఎన్నికల్లో టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడుకే అధికారం కట్టబెట్టాలని, లేనిపక్షంలో జగన్‌రెడ్డి మనందరి భూముల్ని లాక్కుపోతాడని రేపల్లె శాసన సభ్యుడు, తాజా రేపల్లె ఎమ్మెల్యే అభ్యర్థి అనగాని సత్య ప్రసాద్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని చిరకాలవారిపాలెం, న్యూ అంబేద్కర్‌నగర్, బెల్లంవారిపాలెం గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో రాజ్యమేలుతున్న అవినీతి పాలనను అంతం చేయాలని, తిరిగి జగన్‌రెడ్డికి అధికారం లోకి వస్తే మన నెత్తిన కోట్లాది రూపాయిల అప్పులుంచి వీధిపాలు చేస్తాడని హెచ్చరించారు. గత టీడీపీ పాలనలో తాను నియోజక వర్గానికి చేసిన అభివృద్ధిని చూసి రెండు సైకిల్ గుర్తులకు ఓటువేసి తనను, ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణప్రసాద్‌లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు మాన్యం నాగమణి, మాజీ ఎంపీపీ విచారపు వీరయ్య, టీడీపీ మం డల పార్టీ అధ్యక్షుడు చింతల సుబ్బారావు, మాజీ జడ్పీటీసీ సభ్యుడు మేకా శివరామకృష్ణ, టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల నాయకులు ఎన్‌వికే ప్రసాద్, ధరణి, రవి కుమార్, ఉదయ్‌కృష్ణ, ఆయా పార్టీల ఇతర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మతల్లి దేవస్థానంలో పార్థసారధి పూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్. పురంలోని గంగమ్మ తల్లి దేవస్థానంలో కదిరిబా బు రావు విద్యాసంస్థల సెక్రెటరీ కరస్పాండెంట్ కదిరి పార్థసారధి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా దేవ స్థానం కమిటీ పెద్దలు కదిరి పార్థసారధిని దేవస్థానం శేష వస్త్రము తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కదిరి పార్థ సారధి, మేకల బాలు, కుక్కల తిరపతయ్య, నన్నసా ని గుంట య్య, పులిమి ఆదినారాయణ, ఇండ్ల బాల య్య, మున గల నారాయణరెడ్డి, వెంకటేశ్వర్లు, పలువురు పాల్గొన్నారు.

## టీడీపీలోకి చేరికలు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: గ్రామ సర్పంచ్ నాళం గోవిందమ్మ-నారాయణరావు గ్రామ పార్టీ అధ్యక్షుడు కృష్ణమోహన్ ఆధ్వర్యంలో 7 కుటుంబాలు వైసీపీని వేడి టిడిపి పార్టీలో సోమవారం చేరాయి.నెల్లూరు పార్లమెంటు టిడిపి, బిజెపి, జనసేన ఉమ్మడి ఎంపీ అభ్యర్థి వేమూరి ప్రభాకర్ రెడ్డి కందుకూరు నియోజకవర్గం ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో కొండవాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# ఎన్నికల వేళ గొడవలకు పాల్పడితే కఠిన చర్యలు: ఎస్ఐ



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్ : ఈ నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా గ్రామాల్లో ఎవరైన గొడవలు పడి పోలీసుస్టేషన్‌కు వస్తే కేసులు నమోదు చేస్తామని నాగులుప్పలపాడు ఎస్సై బ్రహ్మనాయుడు హెచ్చరించారు. సోమవారం బి. నిడమానూరు గ్రామ పంచాయతీలోని నిడమానూరు, హనుమాపురం గ్రామాల్లో ఎస్సై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై బ్రహ్మనాయుడు మాట్లాడుతూ గ్రామాల్లో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించేందుకు, ప్రజలు తమ ఓటును స్వేచ్ఛగా వినియోగించుకునే విధంగా స్థానిక ప్రజలు, నాయకులు పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఓటు అనేది ప్రతి పౌరుడికి హక్కు! ఈ క్రమంలో ప్రజలను భయాందోళనకు గురిచేసే వారిపై పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై కోరారు. అలాంటివారికి పోలీసులు తమదైన శైలిలో కౌన్సిలింగ్ ఇస్తామని ఆయన పేర్కొన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో ప్రజలు తమ ఓటు హక్కును ధైర్యంగా వినియోగించుకోవాలని భరోసా ఇచ్చారు. ముఖ్యంగా గ్రామంలో చదువుకున్న యువత ఉన్నారని, రాజకీయ గొడవల్లో బలికావొద్దని, అనౌసరమైన గొడవల్లో పాల్గొని యువత ఉపాధి అవకాశాలు కోల్పోయి, మీ బంగారు భవిషత్తును కోల్పోవద్దని ఎస్సై సూచించారు.

# ఓటు హక్కును వినియోగించుకున్న జేసి గోపాలకృష్ణ



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ రోణంకి సోమవారం ఒంగోలు లోని కేంద్రీయ విద్యాలయంలో ఓటు వేశారు. వాస్తవానికి ఆయన ఓటు శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గంలో ఉంది. అయితే ఇతర జిల్లాలలో ఓటు ఉన్న ఉద్యోగులకు ప్రస్తుతం వారు పనిచేస్తున్న జిల్లాలోనే ప్రత్యేకంగా పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ఇలాంటి ఉద్యోగుల కోసం ఒంగోలులోని కేంద్రీయ విద్యాలయంలో ప్రత్యేక పోలింగ్ కేంద్రాన్ని అధికారులు ఏర్పాటు చేయటంతో జాయింట్ కలెక్టర్ ఇక్కడ తన ఓటు హక్కును వినియోగించు కున్నారు. పోలింగ్ ప్రశాంతంగా సాగేలా ఈ కేంద్రంలో చేపట్టిన చర్యలు, కల్పించిన మౌలిక సదుపాయాలపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.

## Format C-1

Declaration about criminal cases

*(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation &Ors. Vs. Union of India &Anr.)*

Name and address of candidate: **DAMACHARLA JANARDHANA RAO,**

Name of political party : **TELUGUDESAM PARTY (TDP)**

*( Independent candidates should write "Independent" here)*

Name of Election : **ELECTION TO THE LEGISLATIVE ASSEMBLY OF ANDHRA PRADESH 2024**.

Name of Constituency : **108 - ONGOLE**.

I **DAMACHARLA JANARDHANA RAO**, a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

| Sl.No. | Name of Court | Case No. And dated | Status of case(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1. | Not Applicable | FIR No 287/2023,Dated 11/09/2023 Ongole I Town PS | Case is under investigation (charge sheet not filed) for examination of some more witnesses | 143, 353, r/w 149 IPC Obstruction of official duties of public servant |
| 2. | Not Applicable | FIR No 334/2023, Dated 17/10/2023 Ongole I Town PS | Case is under investigation (charge sheet not filed) for examination of some more witnesses | 188, 341, r/w 34 IPC Unlawful assembly |
| 3. | CC 47/2024 of II AJFCM Ongole | FIR No 38/2023, Dated 13/03/2023 Ongole II Town PS | Case was charged on 05-05-2023 and resubmitted on 16-10-2023. | 143, 224, 448, 353, r/w 149 IPC Criminal trespassing and obstruction of official duties of public servant |
| 4. | Not Applicable | FIR No 14/2020, Dated 20/01/2020 Ongole II Town PS | Action dropped on 20-01-2020 | 151 CRPC Participated the Dharna |
| 4. | Not Applicable | FIR No 14/2020, Dated 20/01/2020 Ongole II Town PS | Action dropped on 20-01-2020 | 151 CRPC Participated the Dharna |
| 5. | Not Applicable | FIR No 863/2021, Dated 11/11/2021 Ongole Taluka PS | Case is under investigation (charge sheet not filed) for examination of some more witnesses | 143, 341, 269,270, 188, r/w 34 IPC, Section 3 of APEDC RA 2020, Section 32 of AP Police Act. Unlawful gathering |
| 6. | Not Applicable | FIR No 864/2021, Dated 11/11/2021 Ongole Taluka PS | Case is under investigation (charge sheet not filed) for examination of some more witnesses | 143, 341, 269,270, 188, r/w 34 IPC, Section 3 of APEDC RA 2020, Section 32 of AP Police Act. Unlawful gathering |
| 7. | Not Applicable | FIR No 887/2021, Dated 20/11/2021 Ongole Taluka PS | Case is under investigation (charge sheet not filed) for examination of some more witnesses | 143, 341, 269, 270, 188, r/w 149 IPC Abstraction to public and vehicular traffic |
| 8. | Not Applicable | FIR No 651/2023, Dated 12/09/2023 Ongole Taluka PS | Case is under investigation (charge sheet not filed) for apprehension of the remaining accused. | 341, 353, r/w 149 IPC Unauthorised rally obstructing the traffic and obstruction of public servant to discharging the official duties. |
| 9. | Not Applicable | FIR No 10/2020, Dated 09/01/2020 Ongole Taluka PS | Action Dropped | U/S 151 CRPC Unlawful gathering |
| 10. | Not Applicable | FIR No 807/2021, Dated 20/10/2021 Ongole Taluka PS | Action Dropped | U/S 151 CRPC Unlawful gathering and participated in Bundh |
| 11. | Not Applicable | FIR No 421/2010, Dated 11/12/2010 Ongole Taluka PS | Action Dropped | U/S 151 CRPC Unlawful gathering and participated in Bundh |
| 12. | Not Applicable | FIR No 435/2010, Dated 20/12/2020 Ongole Taluka PS | Action Dropped | U/S 151 CRPC Unlawful gathering and participated in Bundh |
| 13. | Not Applicable | FIR No 324/2018, Dated 05/02/2018 Jagathgiri gutta Telangana | Case in under trail | Sections of 448, 427, 384, 290, 506 of IPC Alleged that cheques were obtained against free will. |
| 14. | Not Applicable | FIR No 127/2012, Dated 22/05/2012 Ongole I Town PS | Case was refer as civil nature wide C.No.59/SDPO/ 2016, on 28-02-2017 | U/S 149, 143, 353, 188 IPC Unlawful Assembly |
| 15. | Not Applicable | FIR No 141/2012, Dated 06/06/2023 Ongole I Town PS | Case was refer as civil nature wide C.No. 297/2016, on 31-05-2016 | U/S 123 (1) RPA – 1951 and 171-E, IPC Violation of RP Act-1951 |
| 16. | Not Applicable | FIR No 4/2010, Dated 04/01/2010 Ongole I Town PS | Case was action dropped on 04-01-2020 | U/S 151 CRPC Participated in protests |
| 17. | Not Applicable | FIR No 19/2022, Dated 28/03/2022 Marripudi PS | Disposed MC No. 39/2022 | U/S 151 CRPC Participated in protests |
| 18. | CC 472/2020 Ist AJCJ Court | Not Applicable | Petition filed and allowed. Sureties not produced for production of sureties at request posted to 19-04-2024 | Sec. 138 of NI Act. Dishonor of Cheque |
| 19. | Not Applicable | FIR No 96/2024, Dated 11/04/2024 Ongole I Town PS | Case is under investigation | 143, 147, 353, 427, 506, 188 r/w 149 IPC, 3 PDPPA Unlawful Assembly and obstructed the lawful duties of the CMO and hospital staff and also damaged the Govt. Properties. |

(B) Details about cases of conviction for criminal offences

| Sl.no. | Name of Court & date(s) of order(s) | Description of offence(s) & punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| 1. | **Not Applicable** | **Not Applicable** | **Not Applicable** |
| 2. | **Not Applicable** | **Not Applicable** | **Not Applicable** |
| 3. | **Not Applicable** | **Not Applicable** | **Not Applicable** |

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the lection concerned in place of name of constituency

**SD/- (DAMACHARLA JANARDHANA RAO), 108-ONGOLE ASSEMBLY CONSTITUENCY**

# సంక్షేమ పథకాల కొనసాగింపుకు ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యండి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో జగనన్న సంక్షేమ ప్రభుత్వానికి ప్రజలు ఆశీర్వదించి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి, కనిగిరి అసెం బ్లీ అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ ఫ్యాన్ గుర్తుమీద ఓటువేసి గెలిపించాలని వైసీపీ ప్రజాప్రతి నిధులు, నాయకులు అన్నారు.సోమవారం మండల ంలోని పులగూరపల్లి పంచాయతీ పరిధిలో పందిళ్లపల్లి, గోరంటపల్లి, గుంతచెన్నంపల్లె గ్రామాల్లో కదిరిపార్థసారథి, జడ్పిటిసి మేకల శ్రీనివాసులు యాదవ్, దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి అధ్వర్యంలో వైసిపి ప్రజాప్రతినిధులు నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఇంటింటికి తిరిగి ప్రజలను కలుసుకుని ముఖ్యమంత్రి జగనన్న సంక్షేమపాలనలో వైసిపి ప్రభుత్వం అర్హతకలిగిన ప్రతికుటుంబానికి సంక్షేమ పథకాలు అందించిన అవినీతి రహిత సంక్షేమ పాలన అందించి అన్నిరంగాల్లో అభివృద్ధి చేశారని అదేవిధంగా రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమం లక్ష్యంగా



పనిచేస్తూ గ్రామస్థాయిలో సచివాలయ వ్యవస్థ ఏర్పాటుచేసి ప్రభుత్వ పథకాలను ప్రజలవద్దకు అందించడానికి వాలంటీర్లను నియమించి పారదర్శక పాలన అందించినట్లు రానున్న ఎన్నికల్లో సామాన్య కుటుంబం నుండి వచ్చిన మంచివ్యక్తి విద్యావంతుడు సౌమ్యుడు, బడుగుబలహీన వర్గాలకు చెందిన దద్దాల నారాయణను కనిగిరి నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థిగా నమ్మకానికి మారుపేరు సహృదయుడు అయిన చెవిరెడ్డి భాస్కరరెడ్డిని ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థిగా ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి గెలిపించాలని ప్రజలకు తెలి పారు. ఈ సందర్భంగా ఇటీవల వైసిపి అధిస్థానం ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించి ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నాయకత్వంలో సంక్షేమపాలన కొనసా గింపుకు వైసిపిని గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షుడు బి.వెం కటయ్య, జెసియస్ కన్వీనర్ బి.తిరుపతిరెడ్డి, సర్పం చులు ముత్యాల భారతి నారాయణరెడ్డి, షేక్ ఖాదరబీ బుజ్జి, బొట్లా చిరంజీవి, యం.భానుతేజ్, వై.ప్రవీణ్, మండల యూత్ అధ్యక్షుడు బి.రమణయ్య, నాయ కులు పి.మల్లికార్జునరెడ్డి, దుగ్గిరెడ్డి జయరెడ్డి, గోను చంద్రశేఖరరెడ్డి, పులి మాల్యాద్రి, మునగల నారా యణరెడ్డి, ఇండ్ల బాలయ్య, పద్మనాభం, చోడా సుధాకరరెడ్డి, రమణారెడ్డి, తిరుమలయ్య, వెంకట సుబ్బయ్య, శ్రీను, పలువురు నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో మురళీకృష్ణ



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన టంగుటూరులో వైకాపా నాయకులు సోమేపల్లి మురళీకృష్ణ ఆధ్వర్యంలో రోజులుగా వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సురేష్, ఒంగోలు పార్లమెంటు వైకాపా అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి విజయం కోసం నాయకులు, కార్యకర్తలు ప్రచారం నిర్వహిస్తున్నారు. టంగుటూరు ట్రంక్ రోడ్డు, వెస్ట్ పోతుల చెంచయ్య నగర్‌లో మురళీకృష్ణ ఆధ్వర్యంలోని వైకాపా నాయకులు కార్యకర్తలు గడపగడపకు వెళ్లి వైకాపా కరపత్రాలతో పాటు, పార్టీ అభ్యర్థుల గుర్తులు, ఓటు వేసే విధానం గురించి ప్రజలకు వివరించారు. కొండేపి వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సురేష్, ఒంగోలు వైకాపా పార్లమెంటు అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర రెడ్డి లకు ఫ్యాన్ గుర్తు మీద ఓటు వేసి ఇరువురి అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సీఎం జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్న బలపరిచిన ఆదిమూలపు సురేష్, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిలను గెలిపించి జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకోవాలని గ్రామ ప్రజలకు వైకాపా నాయకులు సోమేపల్లి మురళీకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో కసుకుర్తి అశోక్, దేశి రెడ్డి, మాధురి తదితర నాయకులతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని కె.బయనపల్లిలో గిద్దలూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి గెలుపు కోసం ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే పిడతల రాంభూపాల్ రెడ్డి కుమారుడు పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. అలాగే ఒంగోలు పార్లమెంటు వైఎస్ఆర్సిపి అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని కూడా గెలిపించాలని పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వంతోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యం: కదిరి పార్ధసారధి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో పేదప్రజల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రిగా జగన్మోహనరెడ్డి నాయకత్వంలో వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టడానికి ప్రజలు ఆశీర్వదించాలని కదిరిపార్ధసారధి అన్నారు. సోమవారం సీఎస్ పురం గ్రామపంచాయతీ పరిధిలో దర్శి తిమ్మక్కపల్లి గ్రామంలో పలువురిని కలిసి ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డిలకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్ధసారధి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల జగన్మోహనరెడ్డి పాలనలో రాష్ట్రంలో అన్నివర్గాలకు సంక్షేమ పథకాలు అందించి ఆర్థికాభివృద్ధికి కృషి చేయడం జరిగినట్లు మరలా ప్రజలు జగన్మోహనరెడ్డిని ఆశీర్వదించి వైసిపి అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కదిరి పార్ధసారథి వెంట ఇర్ల వీరాంజనేయులు, మాజీ యంపిటీసీ మునగల నారాయణరెడ్డి, కార్యకర్తలు, గ్రామస్థులు పలువురు పాల్గొన్నారు.

## ఈదురుగాలులకు నేలకొరిగిన అరటి చెట్లు

### - మూడు కోట్ల మేర పంట నష్టం



కంభం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కంభంలో సోమవారం వీచిన ఈదురుగాలులకు సుమారు 150 ఎకరాల పైగా అరటి చెట్లు నేలకొరిగి సుమారు రెండు నుంచి మూడు కోట్ల మేర ఆస్తి నష్టం జరిగినట్టు రైతులు తెలిపారు. ఈ అకాల వర్షానికి గెలలకు వస్తున్న చెట్లు మొత్తం నేలకు వరగడంతో ఇప్పటివరకు పెట్టిన పెట్టుబడులు అన్ని నేలపాలు అయినట్టు రైతులు తెలిపారు. ఆకుల మురళికి చెందిన ఐదు ఎకరాలు, షేక్ యూసుఫ్‌కి చెందిన మూడు ఎకరాలు, గంజి వెంకటేశ్వర్లుకి చెందిన మూడు ఎకరాలు, షేక్ నాయక్‌కి చెందిన రెండు ఎకరాలు, షేక్ మలంశ కు చెందిన రెండు ఎకరాలు, ఇబ్రహీం కి చెందిన ఐదు ఎకరాలు, ఖాజా కి చెందిన మూడు ఎకరాలు, ఇలా పలువురు రైతులకు చెందిన సుమారు 150 ఎకరాల పైగా అరటి చెట్లు నేలకొరిగాయి అని తెలిపారు. ఎకరాకి రెండు లక్షల పెట్టుబడులు పెట్టామని అన్నారు ప్రస్తుతం చెట్లు గెలలకు వచ్చే సమయంలో ఈ అకాల వర్షానికి చెట్లని నేలకొరిగి పంట నష్టం వాటిల్లినట్టు రైతులు ఆవేదన చెందారు. ఉద్యాన వన శాఖ అధికారులు మా పంటలను పరిశీలించి నష్టపరిహారం అందించాలని అన్నారు.

## బాలికల ఉన్నత పాఠశాలలో పోస్టల్ బ్యాలెట్ ఓటు ప్రక్రియ



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ కొనసాగుతుందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి నాగజ్యోతి వెల్లడించారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ విజయవంతం చేసేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామని ఎన్నికల రిటర్నింగ్ అధికారి నాగజ్యోతి తెలిపారు.

## ఎన్డీయే కూటమి గెలుపు-మాదిగల గెలుపు



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గం వెలిగండ్ల మండల అధ్యక్షులు జేపీ రాజు మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు జుట్టుక డానియల్ మాదిగ కుమ్మరి కుంట రాజు మాదిగ వీరి ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మాదిగ జాతి చిరకాల లక్ష్యమైన ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ఎన్డీఏ కూటమి అభ్యర్థులు గెలుపు కోసం వెలిగండ్ల మండలంలోని వెదుళ్లచెరువు, రాళ్లపల్లి, కొత్త కండ్రిక పాత కండ్రిక పందవ, గుమ్మల కర్ర పలు గ్రామాల్లో ఎన్డీయే కూటమి బలపరిచిన బీజేపీ, జనసేన, తెలుగుదేశం పార్టీల ఉమ్మడి కూటమి అభ్యర్థులను గెలిపించాలని కనిగిరి నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గెలుపు ఒంగోలు పార్లమెంటు అభ్యర్థిగా కూటమి బలపరిచిన మాగుంట శ్రీనివాస్ రెడ్డి గెలిపించాలని విస్తృతంగా పర్యటించి వర్గీకరణ అనుకూల ప్రభుత్వ ఏర్పాటు గురించి, జగన్మోహన్ రెడ్డి మాదిగల పట్ల చూపిన నిర్లక్ష్య వైఖరి, 27 దళిత పథకాలు రద్దు గూర్చి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెదుళ్ళచెరువు గ్రామ పెద్దలు తగరం యేసయ్య, తగరం అంకయ్య, కాటిపోగు రాజు, ఏసుపోగు ఏసుదాసు, తగరం మోగిన్, కాటుపోగు జార్జి, తగరం ఏప్రాయము తదితరులు పాల్గొనడం జరిగినది.

## 30 కుటుంబాలు టిడిపిలో చేరిక



సింగరాయకొండ, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని మూలగుంటపాడు పంచాయతీ ఎస్టీ కాలనీకి చెందిన 30 కుటుంబాలు సోమవారం తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి డోల బాల వీరాంజనేయ స్వామి సమక్షంలో పార్టీలో చేరారు. బాల వీరాంజనేయ స్వామి తెలుగుదేశం పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపు కొరకు ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని వారికి సూచించారు. ప్రతి ఒక్కరికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ లీగల్‌సేల్ అధ్యక్షులు సన్నిబోయిన శ్రీనివాసులు నాయుడు, మూలగుంటపాడు తెలుగుదేశం పార్టీ నాయకులు నరాల సుధాకర్, వర్మ, బసవయ్య తదితరులు పాల్గొన్నారు

## ఆర్థికంగా ఆదుకున్న జగన్ కు అండగా ఉంటాం: కోటేశ్వరరావు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మాదిగ సంక్షేమ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ లేబర్ బోర్డు సభ్యుడు పెద్దిపోగు కోటేశ్వరరావు బాపట్ల జిల్లా పర్యటనలో భాగంగా బాపట్ల జిల్లా కేంద్రానికి వచ్చిన సందర్భంగా బాపట్ల పట్టణం రథం బజార్ కోన చాంబర్స్ నందు పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాదిగ జాతి జీవనజ్యోతి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అని అన్నారు. మాదిగల ఎదుగుదలకు ఎంతో కృషి చేశారని అందులో భాగంగా డప్పు, చర్మ కళాకారులకు పేదరిక స్థాయికి దిగువన జీవిస్తున్న, 50 ఏళ్ల పైబడిన కళాకారులకు 1,40,000 మందికి 3000 పెన్షన్ అందిస్తున్న జగన్మోహన్ రెడ్డికే మా మద్దతు అని తెలియజేశారు. బాపట్ల నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి కోన రఘుపతి, బాపట్ల పార్లమెంట్ అభ్యర్థి నందిగం సురేష్ కు డప్పు, చర్మ కళాకారులు అందరూ మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రత్యేకించి మాట్లాడుతూ 1,30,000 మాదిగ సంక్షేమ సంఘం ముద్రించిన కరపత్రాలు, గోడపత్రికలు తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో సజ్జల రామకృష్ణారెడ్డి ఆవిష్కరించిన పత్రికలను బాపట్ల జిల్లా ఏడు నియోజకవర్గాలకు మాదిగ సంక్షేమ సంఘ బృందం మండల వారీగా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు ఇనగలూరు మాల్యాద్రి పాల్గొన్నారు.

## వైసీపీలోకి నల్లమోతువారిపాలెం సర్పంచ్ సుబ్రహ్మణ్యం

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం గ్రామ సర్పంచ్ మాడా సుబ్రహ్మణ్యం, చింతయపాలెంకు చెందిన దొప్పలపూడి అప్పారావు టీడీపీ నుంచి వైసీపీలోకి సోమవారం చేరారు.ఈరోజు రేపల్లెలో జరిగిన బహిరంగ సభలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్సిపి పార్టీలో చేరగా పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైసిపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోన రఘుపతి ,గాదె మధుసూధనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పేరలి నరసయ్య చారిటబుల్ ట్రస్ట్ సేవా కార్యక్రమాలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం పేరలి గ్రామంలో పేరలి నరసయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేరలి బాలకృష్ణమూర్తి సహకారంతో కో ఆర్డినేటర్ పేరలి శ్రీనివాసరావు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. సోమవారం పాతపాలెంకు చెందిన గెరా ఏసోబు గుండె సంబంధిత వైద్య ఖర్చుల నిమిత్తం 7000/- ,క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న దేవరంపల్లి సుగుణమ్మకు 5000/- ,వైద్య ఖర్చుల నిమిత్తం దీవన్ రాజుకు 3000/- నగదును పేరలి శ్రీనివాసరావు, గెరా ఏసుబాబులు అందించారు. ఈ కార్యక్రమంలో కాగిత విజయరాజు, మద్దిబోయిన బుల్లియ్య, దేవరంపాటి రాజా,వడ్లమూడి మల్లికార్జున్ ,కాగిత మణిరాజు, షేక్ సుభాని ,కాగిత రమేష్ ,దాసరి చిన్న తదితరులు పాల్గొన్నారు.

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి



బాపట్ల, మేజర్‌న్యూస్: సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రత కల్పించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా చెప్పారు. పిట్టలవానిపాలెం మండలం చందోలు గ్రామం, కర్లపాలెం మండలం కర్లపాలెం గ్రామాలలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి సోమవారం పరిశీలించారు. చందోలు గ్రామంలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. కర్లపాలెంలోని పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. గత ఎన్నికలలో పరిస్థితులు, అనుభవాలపై ఆరా తీశారు. స్థానిక ఓటర్లతో మాట్లాడుతూ స్వేచ్ఛగా మీ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. పోలింగ్ రోజు వెబ్ క్యాస్టింగ్, వీడియోగ్రఫీ చేపట్టాలని అధికారులకు సూచించారు. ఇలాంటి కేంద్రాలపై సూక్ష్మ పరిశీలకుల నిఘా ఉంటుందని తెలిపారు. ఆయన వెంట తహసిల్దార్ కె.స్ఫూర్తి, తదితరులు ఉన్నారు. ఎన్నికల స్ట్రాంగ్ రూమ్ ల వద్ద నిరంతర నిఘా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి అన్నారు. బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూమ్ లు, వెబ్ క్యాస్టింగ్ విధానాన్ని పరిశీలించారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఏర్పాటైన రూములు, వాటి వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు, వెబ్ క్యాస్టింగ్ పనితీరును అడిగి తెలుసుకున్నారు. రెండు రోజుల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వారి వెంట జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఉప కలెక్టర్ లక్ష్మీకుమారి, పలు శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్రప్రదేశ్ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తోనే సాధ్యం



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: వైసిపి అరాచక పాలనతో ముప్పది సంవత్సరాలు వెనుకబడిపోయిన రాష్ట్ర అభివృద్ధి,రానున్న సార్వత్రిక ఎన్నికల అనంతరం ఏర్పడబోయే కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి మెరుగుపడుతుందని, తద్వారా స్వర్ణాంధ్రప్రదేశ్ ఏర్పడుతుందని,రాష్ట్ర మాజీ మంత్రి, వేమూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కూటమీ అభ్యర్థి నక్కా ఆనందబాబు,ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణ ప్రసాద్ లు అన్నారు.మండలం కేంద్రమైన భట్టిప్రోలు లో సోమవారం సాయంత్రం గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని ఆనందబాబు,కృష్ణ ప్రసాద్ లు నిర్వహించారు.ముందుగా అద్దేపల్లి కాలవద్దనున్న రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం అద్దేపల్లి లోని చర్చిలో ప్రార్థనలు చేసి,అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు.అద్దేపల్లి మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.సందర్భంగా ఆనందబాబు ఇంటింటికి వెళ్లి కూటమి రూపొందించిన కరపత్రాలను ఓటర్లకు అందించారు.అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు,మహిళలు పాల్గొన్నారు.అభ్యర్థికి పలు ప్రాంతాలలో గుమ్మడికాయల దిష్టి తీసి,తెలుగుదేశం మహిళలు, జనసేన వీర మహిళలు హారతులిచ్చి, నుదుట తిలకం దిద్ది విజయీభవా అంటూ స్వాగతం పలికారు.వారిని ఉద్దేశించి ఆనందబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు.అవినీతి పాలన,జరుగుతున్న అక్రమాలు ప్రతి ఒక్కరూ గ్రహించి రాష్ట్రంలో ప్రభుత్వం మారే విధంగా సహకరించాలన్నారు.అన్ని వర్గాల ప్రజలకు సముచిత న్యాయం జరిగేలా ఉమ్మడి మేనిఫెస్టో రూపొందించడం జరిగిందన్నారు. నిరుద్యోగ యువతకు అధికంగా ఉద్యోగాలు వచ్చే విధంగా, మహిళలకు ఆర్థిక స్వావలంబన కలిగే విధంగా అనేక పథకాల రూపకల్పన చేస్తున్నామన్నారు. రైతన్నలకు పెట్టుబడి సాయంగా రూ 20సంవత్సరానికి అందించడం జరుగుతుందన్నారు.జగన్ కు ఓటు వేస్తే భూపత్రాలు మన చేతిలో ఉండవని ఈ విషయాన్ని రైతులు గమనించాలని ఆయన కోరారు.రాష్ట్రంలో రోడ్ల అభివృద్ధికి,పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి,అమరావతి రాజధాని నిర్మాణానికి కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. రాజధాని లేని రాష్ట్రం దేశంలో ఎక్కడా లేదని,దుర్మార్గమైన ఆలోచనతో జగన్ రాజధాని లేకుండా చేశారన్నారు.కూటమి ప్రభుత్వం రాగానే అమరావతిని రాజధానిగా కొనసాగించేందుకు ఏర్పాట్లు జరుగుతాయ న్నారు. తనతోపాటు,బాపట్ల ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తెన్నేటి కృష్ణ ప్రసాదు ను అధిక మెజార్టీతో గెలుపొందించాలని కోరారు.ఈ సందర్భంగా ఓలేరు గ్రామానికి చెందిన పలువురు వైసిపి నాయకులు తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో భట్టిప్రోలు లో పార్టీలో చేరారు.పార్టీలో చేరినపర్చూరు వేణు,యార్లగడ్డ రజినీకాంత్,ఉప్పాల వీర రాఘవయ్య,రేపు కోటేశ్వరరావు,కేశన సాయి,కేసాని శేఖర్,వేములపల్లి సుబ్బారావులకు ఆనందబాబు,కృష్ణ ప్రసాద్ లు పార్టీ కండువాలు కప్పి పార్టీలోనికి సాదరంగా ఆహ్వానించారు.ప్రచార యాత్రలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా,వేమూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త ఊసా రాజేష్,మండల పార్టీ కన్వీనర్ వాకా ఆనందశేషుబాబు,రాష్ట్ర పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా,బట్టు మల్లికార్జునరావు, యర్రంశెట్టి కరుణ శ్రీనివాసరావు,కుక్కల వెంకటేశ్వరరావు, జనసేన పార్టీయర్రంశెట్టి శ్రీనివాసరావు, రవీంద్ర,పోతన శివ నాగేశ్వరరావు,పోతాబత్తుని వెంకటకృష్ణ,సుగ్గన నరసింహారావు,యడ్ల జయశీలరావు,కనపర్తి సుందరరావు,యర్రంశెట్టి రాంబాబు, ఆదిన బసవపు అన్నయ్య,పోకూరు సురేంద్ర,వంగర వీరయ్య,వక్కడాల ఆనంద్,కొలుసు శ్రీమన్నారాయణ,ఇర్ఫాన్ బేగ్, కలాం, లంక మురళి,డొక్కు శ్రీనివాసరావులు, ఇంతియాజ్,జంగం శ్యాంసన్, ఇబ్రహీం బేగ్,కటకం కుమారస్వామి,గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పార్టీ విజయం కోసం శ్రమిస్తున్న చంద్రశేఖర్



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన టంగుటూరులో మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర ఆధ్వర్యంలో కొండేపి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ డోల బాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు పార్లమెంటు టిడిపి ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసుల రెడ్డి విజయం కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రచారం నిర్వహిస్తున్నారు. సార్వత్రిక ఎన్నికలు నోటిఫికేషన్ నుండి చదరవాడు చంద్రశేఖర్ మండల టిడిపి నాయకులతో మమేకమవుతూ మండల పార్టీ అధ్యక్షుడు కామని విజయ్ కుమార్, మాజీ సర్పంచ్ బెల్లం జయంతి బాబు, పార్టీ సీనియర్ నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు లాంటి పెద్దల సహకారం, ప్రోత్సాహంతో, పార్టీ అభ్యర్థుల విజయం కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారు. చదలవాడ చంద్రశేఖర్ తన రాజకీయ తొలి ప్రవేశంలోనే టంగుటూరు ఎంపీపీ పదవి చేపట్టి రాజకీయ పార్టీ నాయకులలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. చంద్రశేఖర్ తన గురువు లుగా పారిశ్రామిక బెల్లం కోటయ్య, బెల్లం జయంత్ బాబు, దివంగత మక్కిన కృష్ణారావులను గురువులుగా భావిస్తారు. చంద్రశేఖర్ రాజకీయ నాయకులుగా అనంతకాలంలోనే మండల టిడిపి నాయకులలో గుర్తింపు తెచ్చుకున్నారు. చంద్రశేఖర్ ఏ పని చేసిన చిత్తశుద్ధితో, క్రమశిక్షణతో, మొక్కవోని దీక్షతో ప్రణా ళిక బద్ధంగా పనిచేస్తూ విజయాన్ని చేతికి అందిపు చ్చుకుంటున్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో కొండేపి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ డోల బాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు పార్లమెంటు టిడిపి ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి విజయం కోసం చంద్రశేఖర్ టిడిపి నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకొని పార్టీ అభ్యర్థుల విజయం చదలవాడ చంద్రశేఖర్ శ్రమిస్తున్నారు.

## కడియాల హిందూజా ప్రచారం



కురిచేడు, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గంలో టీడీపీ, జనసేన,బీజేపీ పార్టీల ఉమ్మడి అభ్యర్దిని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి విజయాన్ని కాంక్షిస్తూ కురిచేడు మండలం, బోధనంపాడు గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా కడియాల హిందూజ ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. ఆమెతో పాటు మహిళా నాయకులు శోభరాణి, నాగమణి పాల్గొన్నారు.

## వైసీపీ పార్టీ ప్రభుత్వ ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ వైసిపి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వరికుటి అశోక్ బాబును ఆదరించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కోరారు. సోమవారం మండల కేంద్రమైన భట్టిప్రోలు లో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు ముమ్మరం చేశారు.గ్రామంలోని పలు వార్డుల్లో ఇంటింటికి తిరిగి పార్టీ రూపొందించిన మేనిఫెస్టో కరపత్రాలను అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ధారా రవికిరణమయి చన్నయ్య, ఎంపీటీసీ కౌతరపు పద్మావతి,తిరువీదుల వెంకటేశ్వరరావు,జంపని రాజి, కుందేటి రమేష్,కౌతరపు శ్రీనివాస రావు,తిరువీధుల యూత్ వెంకటేశ్వరరావు పలువురు వార్డు మెంబర్లు,నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పూర్ణ చంద్రరావు మృతి టీడీపీకి తీరని లోటు



దర్శి, మేజర్‌న్యూస్: చందులూరి పూర్ణ చంద్రరావు మృతి టిడిపికి తీరని లోటు అని దర్శి ఎన్.డి.ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి భర్త డాక్టర్ లలిత్ సాగర్ అన్నారు.దర్శి పట్టణం అద్దంకి రోడ్డులో కిరాణా మర్చంట్ చందలూరి పూర్ణ చంద్రరావు గత రాత్రి మృతి చెందగా వారి పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి సంతాపంను డాక్టర్ కడియాల లలిత్ సాగర్ తెలిపారు. చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, కౌన్సిలర్ దారం సుబ్బారావు పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.


**FORMAT C-1**

**Declaration about criminal cases**
(As per the judgment dated 25th September,2018, of Hon'ble Supreme Court in WP (Civil) no.536 of 2011 (Public interest Foundation & Ors. Vs. Union of India & Anr.) Name and Address of candidate: **SHAIK MASTAN VALI S/o MIRASAHEB** , Door No.6-242, ERUVURU ROAD, PAMURU VILLAGE & MANDAL , PRAKASAM DISTRICT, ANDHRA PRADESH. Name of Political Party: **INDIPENDENT,** Name of Election : **GENERAL ASSEMBLY ELECTION-2024 for A.P.STATE** *Name of Constituency : **113 - KANIGIRI ASSEMBLY CONSTITUENCY I, SHAIK MASTAN VALI,** a candidate for the above mentioned election, declare for public information the following details my criminal antecedents.

| Pending Criminal Cases | | | | Details About Cases On Convicting for Criminal Offences | |
|---|---|---|---|---|---|
| S.No | Name of Court | Case no.and Status of Case | Section(S) of Acts Concerned and brief description of offence(S) | Name of Court & Date(S) order(S) | Description of offence (s) & Punishment imposed |
| 1 | Kanigiri | Cr.No.219/2021 Pamur P.S | 188,143,341,285 IPC | Un Lawful Assembld in a Pulblic Place | NO |
| 2 | Kanigiri | Cr.No.53/2022 Pamur PS | 341,324,323, R/W 34 IPC | Wrong ful Restrain out | No |
| 3 | Kanigiri | Cr.No.199/2022 Pamur P.S Rowdy sheet | 447,427,506 R/W 34 IPC | Threatened To the complaint | No |

**Sd/- SHAIK MASTAN VALI**
**113-KANIGIRI ASSEMBLY CONSTITUENCY, ANDHRA PRADESH**

# మొగిలిచర్లలో ఫ్యాన్ రివర్స్

## - ఇంటూరి సమక్షంలో టిడిపిలోకి భారీగా చేరికలు





లింగసముద్రం, మేజర్‌న్యూస్: లింగసముద్రం మండలం మొగిలిచర్ల గ్రామంలో వైసీపీకి ఆ పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు షాక్ ఇచ్చారు. నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో వైసీపీకి గుడ్ బై చెప్పి తెలుగుదేశం పార్టీలో చేరారు. నవులూరి రవీంద్ర, మార్నేని వెంకటేశ్వర్లు, ఓరుగంటి చినఅంకయ్య, వెన్నపూస చెన్నారెడ్డి, గద్దె లక్ష్మీనారాయణ, వెన్నపూస కృష్ణారెడ్డి, వెంకటేశ్వర్లురెడ్డి, పెద్దిరెడ్డి, యనదాసరి జీవయ్య, నమ్మికంటి కొండయ్య, చొప్పర చినకొండయ్య, ఓరుగంటి అంకయ్య, బాసం మోహన్‌రావు, పెదమాల కొండయ్య, పల్లపోతు అక్కయ్య, మామిళ్ళపల్లి మాల్యాద్రి, మాలకొండయ్య, శివరామయ్య, గోరంట్ల గోపాల్, షేక్ ఖాదర్, మార్నేని కొండలరావు, పాలేటి నరేంద్ర పతకమూరి రామ్మూర్తి ఎర్రగుంట్ల రామకృష్ణ పతకమూరి మాలకొండయ్య, సురేష్, అరటిపల్లి నాని, వెన్నపూస చెన్నారెడ్డి, పోకూరి సుధాకర్, వేముల రామారావు, చొప్పర రాఘవులు, గోరంట్ల చిననరసింహం తదితరులు పార్టీలో చేరారు. మండల పార్టీ అధ్యక్షుడు వేముల గోపాలరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు స్వర్ణ చిన్న, పార్టీ నాయకులు అంగులూరి చినకొండయ్య, నవులూరి చెంచురామయ్య, విశ్వనాథపురం సర్పంచ్ బొల్లినేని నాగేశ్వరరావు, నారా లోకేష్ యువజన ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు పల్లపోతు వెంగళరావు, చుండూరి బ్రహ్మయ్య, బాసం వెంగయ్య, తిరుపాలు, ఆవుల మల్లికార్జున, మండల తెలుగురైతు అధ్యక్షుడు మద్దెల రామారావు తదితరులు పాల్గొన్నారు.

# వేమిరెడ్డి, ఇంటూరికి అడుగడుగునా జనహారతులు





ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలో నెల్లూరు టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి వేమూరి ప్రభాకర్ రెడ్డి, కందుకూరు నియోజకవర్గం ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్డీఏ కూటమి అభ్యర్థులు ఉదయం నుంచి రాత్రి వరకు ప్రజల అభిమానం మధ్య ఉలవపాడు, ఆత్మ కూరు, వీరేపల్లి, కరేడు, చాకిచర్ల పంచాయతీల్లో సుడిగాలి పర్యటన చేశారు. ఎన్డీఏ అభ్యర్థులకు ఎన్నికల ప్రచారంలో గ్రామస్తులు అడుగడుగునా హారతులు పట్టి వారిని ఆహ్వానిస్తూ జేజేలు పలికారు. ఆయా పంచాయ తీల్లో కిక్కిరిసిన జనం మధ్య రోడ్ షో కొనసాగింది. ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మండల ప్రజలు చూపిస్తున్న అభిమానం మరిచిపోనని, ఇప్పటికే ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించిన తాను ఎంపీగా గెలిచాక బడుగు బలహీన వర్గాలు ఎక్కువగా నివసించే ఉలవపాడు మండలానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి సేవా కార్యక్రమాలు చేపడతానని ఆయన హామీ ఇచ్చారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలను, రాష్ట్రాన్ని పీల్చి పిప్పి చేసిన జగనాసురుడిని సాగనంపే సమయం ఆసన్నమైందని చెప్పారు. గతంలో తెలుగు రాష్ట్రాల అభ్యున్నతికి కారణమైన చంద్రబాబు నాయుడుని మళ్లీ గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైనా ఉందన్నారు. ఇంతటి స్పందనను చూస్తుంటే కూటమికి తిరుగులేని విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. జరగబోయే ఎన్నికల్లో మా ఇద్దరికీ సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి, సేవచేసే అదృష్టం కల్పించాలని ఓటర్లను అభ్యర్థించారు. మూడు పార్టీల నేతలు, కార్యకర్తలు కష్టపడి,వైసిపి మోసాలను, ప్రలోభాలను ప్రజలకు వివరిస్తూ తటస్థుల మద్దతు కూడగట్టే ప్రయత్నం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. వీరేపల్లి ఎస్టీ కాలనీ, కె.రాజుపాలెం, ఆత్మకూరులో పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ దివి శివరాం, నియోజకవర్గ పరిశీలకులు కె.కుసుమకుమారి మండల పార్టీ అధ్యక్షుడు రాచగర్ల సుబ్బారావు, టిడిపి నాయకురాలు ఉన్నం నళినీదేవి, క్లస్టర్ ఇంచార్జులు బెల్లం కృష్ణమోహన్, పోలుబోయిన శ్రీనివాసులు, సుదర్శి శ్రీనివాసులు, ఎంపిటీసీ దార్ల యలమందమ్మ, ఆత్మకూరు సర్పంచ్ నాళం గోవిందమ్మ, మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు సన్నెబోయిన ప్రభావతమ్మ, మండల బీసీ సెల్ అధ్యక్షులు ఓగుబోయిన యానాది, మండల తెలుగు యువత అధ్యక్షుడు తొట్టెంపూడి మాల్యాద్రి, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు రావినూతల రమేష్, మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు మోజస్, పార్టీ సీనియర్ నాయకులు శ్యాంగోపాల్ రెడ్డి, చెంచురామిరెడ్డి, మల్లవరపు సుబ్బారెడ్డి, జువ్విగుంట యలమంద, గ్రామ పార్టీ అధ్యక్షులు మోదుగుల గురవయ్య, అంచుపోగు వాసు, కన్నా ప్రసాదు, మిరియం మల్లికార్జున, పార్టీ నాయకులు లక్కంరాజు నరేష్, ఆదినారాయణరాజు, సుధాకర్ వర్మ, మార్తూరి కోటేశ్వరరావు, వెగ్గి శంకర్, అమరనేని రాములు, కరీం, ఎండేటి శ్రీనివాసులు, మిరియం భాస్కర్, చేతల భాస్కర్, చింతల సింగయ్య, మెట్టా శ్రీనివాసరెడ్డి, కార్యకర్తలు హాజరయ్యారు.

# అరాచక ప్రభుత్వాన్ని గద్దె దించుదాం

## - నాగులుప్పలపాడు ఎన్నికల ప్రచారంలో బి.ఎన్. విజయ్‌కుమార్





నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: : తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉంటేనే అన్ని వర్గాల అభివృద్ధి జరుగుతుందని సంతనూతలపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కూటమి పార్టీ అభ్యర్థి బి.ఎన్. విజయ్‌కుమార్ అన్నారు. నాగులుప్పలపాడు అంబేద్కర్ కాలనీలో సోమవారం బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారంటీ ఎన్నికల శంఖారావం కార్యక్రమంలో బి.ఎన్. విజయ కుమార్ మాట్లాడారు. పార్టీ శ్రేణులు, మహిళలు పూలవర్షం కురిపిస్తూ, హారతులిస్తూ బి.ఎన్. విజయ్‌కుమార్ కు ఘన స్వాగతం పలికారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలతో మహిళలకు ఆర్థిక భరోసా కలుగుతుందన్నారు. మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వ హయాంలోరాష్ట్రాభివృద్ధి శూన్యమన్నారు. ప్రజలు రైతాంగ సమస్యలను వైకాపా పాలకులు పట్టించుకోవడం లేదన్నారు. ప్రజల భవిష్యత్‌కు గ్యారంటీ కల్పించేలా తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను రూపకల్పన చేసి ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చి ప్రజలకు షూరిటీ కల్పించడం జరుగుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఇంటికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు, ప్రతి మహిళకు 1500, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, స్కూలుకు వెళ్ళే ప్రతి విద్యార్థికి ఏడాదికి 15,000, ప్రతి రైతుకు ఏటా 20వేలు అందించటం, యువతకు 20 లక్షల ఉపాధి అవకాశాలు, నిరోద్యోగభృతి 3వేలు అందించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన బి.జే.పి. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను వారి అభివృద్ధికే ఖర్చు

## - గొట్టిపాటి రవికుమార్

బల్లికురవ, మేజర్‌న్యూస్: టీడీపీ అధికారంలోకి వచ్చాక ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను వారి అభివృద్ధికే ఖర్చు చేస్తామని ఉమ్మడి కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. సోమవారం కూకట్లపల్లి సంఘం కొత్తూరు అరుణగిరి తండా ప్రజలతో సమావేశమైన నిర్వహించారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ జగన్ అధికారంలోకి వచ్చాక ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు రూ.33,504 కోట్లు దారి మళ్లించారని, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ ద్వారా రుణాలు అందించి, కార్లు, జేసీబీలు, ట్రాక్టర్లు వంటి వాటి కొనుగోలు మేము సహకరిస్తే వైసిపి ప్రభుత్వం వచ్చాక ఒక్క రుణం కూడా ఎస్సీ, ఎస్టీలకు ఇవ్వలేదన్నారు. ఎస్సీ, ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులు గతంలో భర్తీ చేయడం జరిగిందని, మళ్లీ కూడా అధికారంలోకి రాగానే భర్తీ చేస్తామని అన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువత యేటా పెరుగుతోందని, వారికి ఉపాధి కల్పించేందుకు పరిశ్రమలు తీసుకొస్తామని, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పిస్తాం. యేటా జాబ్ కేలండర్ ను జనవరిలో విడుదల చేసి, ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ కమ్యూనిటీ హాలు నిర్మాణాలు చేస్తామని చెప్పారు. ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశంపార్టీ నేతలు, కార్యకర్తలు, గొట్టిపాటి అభిమానులు పాల్గొన్నారు.

# తెదేపా తోనే ఎస్సీల సంక్షేమం

## చంద్రబాబు ఆశయమే సంక్షేమం, అభివృద్ధి...

### మూడో వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే గొట్టిపాటి

అద్దంకి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం ప్రభుత్వం తోనే ఎస్సీల సంక్షేమం సాధ్యపడుతుందని, చంద్రబాబు ఆశయమే సంక్షేమం అభివృద్ధి అని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. పట్టణంలోని 3వ వార్డులో సోమవారం ఉదయం ఉమ్మడి కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే గొట్టిపాటి





రవికుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ఈనెల 13న జరుగు ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.వై.కా.పా పార్టీ ప్రభుత్వంలో దళితులకు అన్యాయం జరిగిందని, రాష్ట్రంలో అసాంఘిక శక్తులు వై.కా.పా ముసుగులో దళితులపై దాడులు చేస్తున్నా ప్రభుత్వం చర్యలు తీసుకోలేదన్నారు. ఐదేళ్లలో 6 వేలకు పైగా దాడులు, 158 మందిని హత్య చేశారని అన్నారు. 27 సంక్షేమ పథకాలను రద్దు చేశారని అంబేద్కర్ విదేశీ విద్య పథకాన్ని నిలిపివేశారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గంలోనే నాగమ్మ అనే మహిళపై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించలేక పోయారని పేర్కొన్నారు.అంబేద్కర్ విదేశీ విద్య పథకం ద్వారా ఎస్సీల పేద విద్యార్థులను విదేశాల్లో గొప్ప గొప్ప చదువులు చదివించిన ఘనత టిడిపి దేనని అన్నారు. చంద్రబాబు నాయుడు పాలనలో ఎస్సీలకి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇచ్చి ఆర్థికంగా ఎదగడానికి సహాయం చేయడం జరిగిందని, బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీమ్ ద్వారా ఎస్సీ విద్యార్థులకు కార్పొరేట్ విద్యను ఉచితంగా అందించామన్నారు. ఎస్సీలకు ఉద్యోగాలలో ప్రమోషన్లలో రిజర్వేషన్ అమలు చేయడమే కాకుండా ఎస్సీలకి భూమి కొనుగోలు పథకం ద్వారా 2386 ఎకరాలు ఇప్పించిన ఘనత చంద్రబాబు నాయుడు దేనని అన్నారు.ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని అమలు చేయడానికి సత్వర న్యాయం చేయడానికి జిల్లాకొక మొబైల్ కోర్టు ఏర్పాటు,భారతదేశ చరిత్రలోనే మొదటిసారి ఎస్సీ రైతులకు 90శాతం సబ్సిడీ పథకాలు ప్రవేశపెట్టింది టిడిపియేనన్నారు.ఎస్సీ పేద విద్యార్థులకు 100% ఫీజు రియంబర్స్మెంట్ సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ద్వారా ఎస్సీ పేద విద్యార్థులకు చంద్రబాబు నాయుడు చేసిన మేలు అని చెప్పారు.ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నేతలు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# బాపట్ల బ్యాలెట్ ఓటు సౌండ్ ఢిల్లీకి వినపడాలి:వేగేశన



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: పట్టణంలో టిడిపి ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. సార్వత్రిక ఎన్నికల ప్రచారపర్వంలో తనదైన శైలిలో దూసుకుపోతున్నారు బాపట్ల నియోజకవర్గ టీడీపి, జనసేన, బీజేపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ.ఆయన గుమ్మ మెక్కితే? సాయం దొరకనివాళ్లంటూ లేరు, విద్యా, వైద్యం, ఆధ్యాత్మిక ఇలా ఎన్నో? అంశాల కు సంబంధించి తన సాయాన్ని గత పదేళ్లుగా అవసరార్ధం వచ్చేవాళ్లకేమి, స్వచ్ఛందంగా అయితేనేమి వేగేశన ఫౌండేషన్ ద్వారా అందిస్తూనే ఉన్నారు, ఈ సాయం ఏ కొద్దిమందికో? కాదు, నియోజకవర్గం మొత్తం అందాలి, కేవలం సాయం మాత్రమే కాదు, ప్రజలకు సేవ చేసే భాగ్యాన్ని పొందాలన్న ఏకైక లక్ష్యంతో రాజకీయాల్లో కొచ్చారు. బాపట్ల యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వెయ్యాలనే, దృఢసంకల్పంతో ఉన్నారు. సంక్షేమంతో కూడిన అభివృద్ధి ఫలాలను ప్రజలకందించాలని ఆయన ఉవ్విళ్లూరుతున్నారు. సరిగ్గా ఈ అంశాలై ఆయన్ను ప్రజలకు మరింత చేరువచేశాయి. ప్రచారంలో యువతరం ఆయన వెనుక బారులు తీరుతోంది, మహిళా లోకం సైతం ఆయనకు బ్రహ్మరథం పడుతోంది. ఆయన గెలుపును కాంక్షిస్తూ దేవాలయాల్లో అభిమానులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నరేంద్ర వర్మ బాపట్ల పట్టణంలో గల 7, 8, 9 వార్డుల్లో పర్యటించారు. స్థానిక సమస్యలపై మాట్లాడుతూ బాపట్ల బ్యాలెట్ ఓటు సైకిల్ గుర్తుకే వేస్తే ఢిల్లీ వరకు వినపడాలని ఎమ్మెల్యేగా నాకు ఎంపీగా కృష్ణప్రసాద్‌కి భారీ మెజార్టీ రావాలని కోరారు. ప్రజలు తన దృష్టికి తీసుకొచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తామన్నారు. అన్ని వర్గాలకు మంచి జరిగేలా చంద్రబాబునాయుడు సూపర్ సిక్స పథకాలను, రూపొందించారన్నారు, మహిళా అభ్యున్నతి, రైతులకు పంట సహాయం, పిల్లల చదువు, యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పన, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, దివ్యాంగు లకు నెలకు ఆరువేల రూపాయల ఫెంక్షన్, వృద్ధులకు ప్రతినెలా నాలుగు వేల రూపాయల ఫెంక్షన్, వాలంటీర్లకు పదివేల రూపాయల గౌరవ వేతనం అందించేందుకు అన్ని ప్రణాళి కలను సిద్ధం చేశారన్నారు. బాపట్ల నియోజకవర్గ టీడీపి, బీజేపీ, జనసేన, కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి అయిన వేగేశన నరేంద్ర వర్మ రాజు అనే తనను ఎమ్మెల్యేగానూ, తెన్నేటి కృష్ణ ప్రసాద్‌ని బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ ఎంపీగా గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ టీడీపి, బీజేపీ, జనసేన కూటమి ఎంపీ అభ్యర్థి సతీమణి తెన్నేటి శిరీష, బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయ కర్త నామన శివన్నారా యణ, టీడీపి, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మూడు పార్టీల అభిమానులు పాల్గొన్నారు.

# 26, 27వ డివిజన్‌లలో ఎన్నికల ప్రచారం







ఒంగోలు, మేజర్‌న్యూస్: సాయంత్రం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఒంగోలు నగరం - 26, 27వ డివిజన్ నందు ఇంటి ఇంటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ రాబోయే ఎన్నికల్లో ఒంగోలు ఎమ్యెల్యే కూటమి అభ్యర్థి దామచర్ల జనార్దన్‌కి, ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డికి మీ యొక్క అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ఎన్నికల ప్రచారం చేస్తున్న టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు ఉమ్మడి కూటమి ఎంఎల్ఏ అభ్యర్థి దామచర్ల జనార్ధన్‌రావు, కుమార్తె దామచర్ల అనీషా లక్ష్మి, సోదరి గుత్తా మాధవి, డాక్టర్ దామచర్ల హిమబిందు, స్వాతి, దీపిక, హారిక, మాగుంట శ్రీనివాసులురెడ్డి కుటుంబ సభ్యులు, 26,27వ డివిజన్ టిడిపి నాయకులు, జనసేన సైనికులు, బిజెపి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# జిల్లాలో పని చేసే పొరుగు జిల్లాల ఉద్యోగులకు ప్రత్యేక పోలింగ్

**– కేంద్రీయ విద్యాలయంలో కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ దినేష్‌కుమార్ –**



ఒంగోలు, మేజర్‌న్యూస్: పొరుగు జిల్లాలలో ఓటర్లుగా ఉండి ప్రస్తుతం ప్రకాశం జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక పోలింగ్ కేంద్రమైన కేంద్రీయ విద్యాలయాన్ని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దినేష్ కుమార్ సోమవారం సందర్శించారు. ఈ ఓటర్లు తమ స్వస్థలాలకు వెళ్లి ఓటు వేసే బదులు ఇక్కడే ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ పోలింగ్ కేంద్రంలో కల్పించిన మౌలిక సదుపాయాలను ఆయన పరిశీలించారు. ఓటర్ల సందేహాలను నివృత్తి చేసేందుకు హెల్ప్ డెస్క్, మంచినీటి సదుపాయము, మొబైల్ ఫోన్స్ డిపాజిట్ శిబిరము, ప్రత్యేకంగా టెంట్లు, కుర్చీలు, పబ్లిక్ అడ్రసింగ్ సిస్టం ఏర్పాటు చేసిన తీరును ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మూడు వేల మందికిపైగా ఓటర్లకు ఇక్కడ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేశామని చెప్పారు. ఓటర్లకు ఎలాంటి అసౌకర్యము కలగకుండా చూడడంతో పాటు వేసవిని దృష్టిలో పెట్టుకుని అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించామన్నారు. ఈ కేంద్రంలో మొత్తం 13 రూములను ప్రత్యేకంగా కేటాయించామని, వివిధ జిల్లాలలోని పలు నియోజకవర్గాలకు చెందిన ఓటర్లు త్వరగా తమ ఓటు హక్కు వినియోగించుకునేలా ఈ విధమైన వెసులుబాటు కల్పించామన్నారు. తొలి రోజైన సోమవారం ప్రధానంగా నెల్లూరు జిల్లాలో ఓటు కలిగిన ఉద్యోగులకు ప్రాధాన్యము కల్పించామని చెప్పారు. మంగళవారం బాపట్ల జిల్లాలో ఓటు కలిగిన వారికి ప్రాధాన్యం ఇస్తున్నామని అన్నారు. ఈ రెండు జిల్లాలు కాకుండా ఇతర జిల్లాలో ఓటు ఉన్నవారు బుధవారంలోగా ఎప్పుడైనా తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చు అని కలెక్టర్ తెలిపారు. దాదాపు 120 అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన ఓటర్లు మన జిల్లాలో ఈ విధంగా తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కల్పించినట్లు చెప్పారు. ఇక్కడ పోలైన అన్ని ఓట్లను ఈనెల 10వ తేదీన రాష్ట్రస్థాయిలో చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ (సీ.ఈ.ఓ) కార్యాలయంలో సంబంధిత జిల్లాలవారీగా పరస్పరం బదిలీ చేసుకుంటామన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట డీఆర్వో ఆర్. శ్రీలత, పోస్టల్ బ్యాలెట్ల జిల్లా నోడల్ ఆఫీసర్ విశ్వేశ్వర రావు, ఒంగోలు నియోజకవర్గ రిటర్నింగ్ ఆఫీసర్ జి.వి సుబ్బారెడ్డి, ఇతర అధికారులు ఉన్నారు. అనంతరం స్థానిక డి.ఆర్.ఆర్.ఎం.మున్సిపల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాన్ని కూడా కలెక్టర్ సందర్శించారు. పోలింగ్ జరుగుతున్న తీరును ఆయన పరిశీలించి అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.

# ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యండి

**– 7,8,9 డివిజన్‌లో బాలినేని రోడ్ షో**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగరంలోని 7,8,9 డివిజన్లలో ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి బాలినేని శ్రీనివాసరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రోడ్ షో నిర్వహించి ఓటర్లకు అభివాదం చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మళ్లీ జగనన్న పాలన కోసం ప్రతీ ఒక్కరూ అండగా నిలవాలని కోరారు. మళ్లీ నాకు అవకాశం కల్పించండి. ఒంగోలు నియోజకవర్గాన్ని ఇంకా అభివృద్ధి చేస్తామని దామచర్ల ప్రజలకు హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో మేయర్ గంగాడ సుజాత, కార్పొరేటర్ల, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# 25వ డివిజన్‌లో తెదేపా ఎన్నికలు ప్రచారం





ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎన్నికల ప్రచారంలో భాగంగా ఒంగోలు నగరం - 25వ డివిజన్ నందు ఇంటి ఇంటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ రాబోయే ఎన్నికల్లో ఒంగోలు ఎమ్యెల్యే కూటమి అభ్యర్థి దామచర్ల జనార్దన్‌కి, ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డికి మీ యొక్క అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ఎన్నికల ప్రచారం చేస్తున్న లిటిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు ఉమ్మడి కూటమి ఎంఎల్ఏ అభ్యర్థి దామచర్ల జనార్ధన్ రావు కుమార్తె దామచర్ల అనీషా లక్ష్మి , సోదరి గుత్తా మాధవి, డాక్టర్ దామచర్ల హిమబిందు, స్వాతి మాగుంట శ్రీనివాసులురెడ్డి కుటుంబ సభ్యులు, 25వ డివిజన్ టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల ప్రజల కోసమే టీడీపీ సూపర్ సిక్స్ పథకాలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసమే టీడీపీ సూపర్ సిక్స్ పథకాలని టీడీపీ నాయకులు డాక్టర్ బాలకృష్ణమూర్తి అన్నారు.కర్లపాలెం మండలం పేరలి గ్రామం పడమర యాదవపాలెంలో ఎన్నికల ప్రచారం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు పేరలి బాలకృష్ణమూర్తి నాయకులు ,కార్యకర్తలతో కలసి ఇంటింటికి తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాల గురుంచి వివరిస్తూ మ్యానిఫెస్టో కరపత్రాలు అందజేశారు.ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మను గెలిపించాలని ఓటర్లును కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో కాగిత విజయరాజు, మద్దిబోయిన బుల్లియ్య, గెరా ఏసుబాబు, దేవరంపాటి రాజా, కార్యకర్తలు ,అభిమానులు పాల్గొన్నారు.

## గంటా సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన యువకులు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వం లో యువతకు ఉపాధి కల్పిస్తానని కాంగ్రెస్ పార్టీ బాపట్ల ఎమ్మెల్యే అభ్యర్థి గంటా అంజిబాబు అన్నారు. సోమవారం బాపట్ల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అంజిబాబు నివాసం వద్ద బాపట్ల మండలంలోని మరుప్రోలు వారి పాలెం గ్రామం నుండి 25 మంది యువకులు కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు. కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి గంటా అంజిబాబు యువకులను పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అంజిబాబు మాట్లాడుతూ యువతకు అత్యంత ప్రాధాన్యత గానీ రాబోయే రోజుల్లో ఉపాధి కల్పించేది కానీ కేవలం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మాత్రమే అని ఆయన తెలియజేశారు. బాపట్ల మండలంలో ఉన్న ప్రతి సమస్యను తాను ఎమ్మెల్యే అయ్యాక ప్రతి సమస్యను పరిష్కరిస్తానని అంజిబాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుబ్బారావు, దాసు, బాబురావు, మరియ దాసు, కట్టా సందీప్ పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న పానెం హనిమిరెడ్డి



బల్లికురవ, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడడంతో ఆయా పార్టీల అభ్యర్థులతో ఎన్నికల ప్రచారం ఊపందుకుంటున్నాయి. సోమవారం మండలంలోని కొత్త మల్లాయపాలెం,అంబడిపూడి గ్రామాల్లో అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పానెం చిన్న హనిమి రెడ్డి ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ ప్రచారంలో ఆయా గ్రామ ప్రజలు హనిమిరెడ్డికు మద్దతుగా నిలిచారు.ఈ సందర్భంగా పానెం హనిమిరెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి రాష్ట్ర ముఖ్యమంత్రి గా మళ్ళీ జగనన్న ను మరియు అద్దంకి ఎమ్మెల్యే గా పానెం చిన్న హనిమి రెడ్డి అనే నన్ను, బాపట్ల పార్లమెంట్ సభ్యులు గా నందిగం సురేష్ ని గెలిపించాలని గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ ముద్దపాటి చంద్రశేఖర్ రావు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, మండల స్థాయి వైఎస్ఆర్సీపీ నాయకులు, సర్పంచ్‌లు, వివిధ హోదాలలో ఉన్న వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# చర్చిలపై దాడులు జరుగుతాయనే దుష్ప్రచారాన్ని నమ్మొద్దు : ఏలూరి





పర్చూరు, మేజర్‌న్యూస్: బిజెపి జనసేన తెదేపా కూటమి అధికారంలోకి వస్తే చర్చిలు ప్రార్థన స్థలాలపై ఎస్సీలు పైన దాడులు జరుగుతాయని వైసిపి దుష్ప్రచారాన్ని ప్రజలు నమ్మొద్దని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. కూటమి అధికారంలోకి వస్తే చర్చలు పైన దాడులు జరుగుతాయని ప్రచారం చేస్తున్నారని పావులూరులో ఎస్సీ సోదరులు ఎమ్మెల్యే ఏలూరి దృష్టికి తీసుకువచ్చారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే ఏలూరి వైసిపి చేసే ఇలాంటి దుష్ప్రచారాన్ని ఎస్సీ సోదరులు నమ్మవద్దన్నారు. ఎన్నికలలో గెలవలేమనీ తెలిసి వైసీపీ ఇలాంటి ప్రచారానికి తెరలేపారని ఎస్సీ సోదరులంతా ఖండించాలన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఎస్సీ సోదరులను అక్కున చేర్చుకున్నామన్నారు. ఎస్సీలకు కార్పొరేషన్ ద్వారా ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించామన్నారు. ఎస్సీ యువత కోసం అంబేద్కర్ విదేశీ విద్యానిధి కింద విదేశీ విద్యానభ్యసించే ఏర్పాటు చేశామన్నారు. అంబేద్కర్ ని ఆయన ఆశయాన్ని కించపరిచేలా అంబేద్కర్ విద్య విదేశీ విద్య పథకం పేరు తీసేసి ఆ పథకానికి తన పేరు తగిలించుకున్నాడ న్నారు. రాబోయే కూటమి ప్రభుత్వంలో ఎస్సి వర్గానికి కార్పొరేషన్ లోన్ ఇప్పించి వారిని ఆర్థికంగా ఆదుకోవడం 50 సంవత్సరాలకే నాలుగు వేల రూపాయలు పెన్షన్ ఇవ్వడం ఇల్లు లేని వారికి ఇళ్ల స్థలాలు ఇప్పించి ఇల్లు కట్టించడం ఇల్లు కట్టుకోవడానికి రెండు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించడం వంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అందించి వారిని ఆదుకోవడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.బిజెపి జనసేన తెదేపా సంకీర్ణ కూటమి ప్రభుత్వంలో ఎస్సీ కమ్యూనిటీ కోసం అనేక ఆర్థిక అభివృద్ధి కార్యక్రమాలు ఉమ్మడి మేనిఫెస్టో రూపొందించడం జరిగిందని వివరించారు.

## నరేంద్ర వర్మ నాయకత్వం లో ఆసోది భాస్కర్ రెడ్డి ఆశయాలు సాగిస్తాం



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: ఆసోది భాస్కర్ రెడ్డి సోదరులు ఆసోది నాగార్జున రెడ్డి, వారి తల్లి వెంకటేశ్వరమ్మ (మాజీ సర్పంచ్) ఆధ్వర్యంలో ఆరు గ్రామాలకు చెందిన, సుమారు యాభై మందికి పైగా స్థానిక నాయకులు అశేష జనవాహిని మధ్య వైసీపి నుండి తెలుగుదేశం పార్టీలో చేరారు. చంద్రబాబు నాయుడు సారథ్యంలో మాత్రమే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని, బాపట్ల నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే? నిశ్వార్థపరుడు, సేవాతత్పరుడైన వేగేశన నరేంద్ర వర్మ లాంటి నాయకుడు తమకు అవసరమని భావించి తెలుగుదేశం పార్టీలో చేరినట్లు అసోది నాగార్జున రెడ్డి చెప్పారు. పడమర బాపట్ల పంచాయతీ అంటే అసోది భాస్కర్ రెడ్డి, అసోది భాస్కర్ రెడ్డి అనేలా అభిమానుల నినాదాల మధ్య రెడ్డి బాపట్ల నియోజకవర్గ టీడీపి,బీజేపీ, జనసేన పార్టీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ చేతుల మీదుగా ఆవులమంద సుబ్బారావు (మాజీ సర్పంచ్) దరివాద కొత్తపాలెం పెద కాపు కావూరి రంగారావు, అసోది కృష్ణారెడ్డి, అసోది సింగారెడ్డి, భోగిరెడ్డి రామిరెడ్డి, అసోది వెంకటప్పారెడ్డి, డి కొండలరెడ్డి, అసోది పెద్దన్నా రెడ్డి, స్వావర్పుపురం గాంధీ, భోగిరెడ్డి నాగిరెడ్డి, తదితరులు పార్టీ కండువాను వేసుకుని తేదేపాలో చేరారు.

## వైసిపి శ్రేణులు టీడీపీలో చేరిక



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: వేమూరు మండలం జంపని గ్రామం యస్ టి కాలనీ నుండి వైసీపీ పార్టీ నుండి తెలుగుదేశం పార్టీ లోకి చేరిన 10 కుటుంబాలు. తెలుగుదేశం పార్టీ లోకి చేరిన వారికీ మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.జంపని గ్రామం నుండి తెలుగుదేశం పార్టీ లోకి చేరిన వారు,దేవరకొండ వెంకటేశ్వర్లు,గరిక చింతయ్య గరిక పాములు,గరిక సంసోను,మక్కెన కిరణ్ , రెడ్డి వెంకట నారాయణ,రాజు గరిక నాగ మల్లేశ్వరరావు, బొడ్డు నాగరాజు , బి. వెంకటరావులు వీరంతా పార్టీపై అభిమానంతో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు.

# నేడు మండల పద్మశాలీయ ఆత్మీయ సమావేశం



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లో మంగళవారం భట్టిప్రోలు మండల పద్మశాలియ సంఘ సమావేశం జరుగుతుందని ఆహ్వాన కమిటీ సభ్యులు సోమవారం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక కొత్తపేట పద్మశాలీయ కళ్యాణ మండపంలో ఉదయం గం 10 లకు పద్మశాలి ఆత్మీయ సమావేశం జరుగుతుందని వారు పేర్కొన్నారు.సమావేశానికి సభాధ్యక్షులుగా అద్దేపల్లి-భట్టిప్రోలు పద్మశాలీయ బహుత్తమ సంఘం ఉపాధ్యక్షులు బట్టు మల్లికార్జునరావు, ముఖ్య అతిథులుగా మాజీ మంత్రివర్యులు నక్కా ఆనందబాబు,తెలుగుదేశం పార్టీ బాపట్ల ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణ ప్రసాదులు విచ్చేయనున్నట్లు వారు తెలిపారు.సమావేశానికి మండల పరిధిలోని పద్మశాలియ సంఘీయులు అందరూ సకాలంలో విచ్చేయాలని ప్రార్థిస్తున్నట్లు వారు తెలిపారు.సమావే శంలో సంఘ కన్వీనర్ మాచర్ల నాగరాజు(గోవాడ, లీలా భవాని పద్మశాలీయ అన్న సత్రం అధ్యక్షులు),పద్మశాలీయ బహుత్తమ సంఘం ప్రధాన కార్యదర్శి వంగర వీరయ్య,దీపాల శివప్రసాద్,గాత్రం నారాయణ,పులిమి డోలా శివకు మార్, తాడిపర్తి మంగయ్య, తదితర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# 100 కుటుంబాలు వైసీపీలో చేరిక



గిద్దలూరు, మేజర్‌న్యూస్: 17వ వార్డులో కాటసాని హనుమారెడ్డి సుమారు 100 కుటుంబాలతో వైసిపి పార్టీలో గిద్దలూరు వైయస్సార్ సిపి ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో చేరడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతథులుగా చేరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య, వైస్ చైర్మన్ ఆర్‌డి రామకృష్ణారావు, కౌన్సిలర్లు దొంత లక్ష్మీదేవి, శిక్షావలి, దేమా శ్రీరాములు, పోలేపల్లి శివ, వేమిరెడ్డి రామచంద్రారెడ్డి, ముఖ్య నాయకులు ఈశ్వర్ నాయుడు, హారౌన్ రషీద్, మిత్ర తేజ రెడ్డి, బెల్లం రమాదేవి, పాళుగుల్ల నరసింహారెడ్డి, పి.సుబ్బారెడ్డి, పల్లె శ్రీనివాసరెడ్డి, పల్లె అశోక్ రెడ్డి, ఎస్.లక్ష్మీనారాయణ రెడ్డి, జి.భాస్కర్ రెడ్డి, మదన్ మోహన్ రెడ్డి, నూర్, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డికి కాటసాని హనుమారెడ్డి, ముఖ్య నాయకులు కౌన్సిలర్లు కార్యకర్తలు అభిమానులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి మాట్లాడుతూ సోమవారం 16, 17 వార్డుల్లోని ప్రజలు సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి కుల మత ప్రాంత వర్గ భేదం లేకుండా ప్రతి ఒక్కరికి అందుబాటులో ప్రవేశపెట్టిన నవరత్నాల పథకాల వల్ల లబ్ధి పొందిన వారు సుమారు 100 కుటుంబాలకు పైగా వైసీపీ పార్టీలో చేరడం చాలా సంతోషకరంగా ఉందని గిద్దలూరులో మన పార్టీ గెలవడానికి ఇదొక శుభ సూచకమని. ఇప్పటికే అమలవుతున్న సంక్షేమ పథకాలు ఇప్పుడు మరింత మెరుగ్గా రూపాంతరం చెంది మ్యానిఫెస్టోలో వైయస్ జగన్మోహన్ రెడ్డి పొందుపరచడం జరిగిందని ఏవైతే మేనిఫెస్టోలో తెలియజేశారో అవన్నీ ఆచరణకు సాధ్య మయ్యేవని, ఇప్పటికే పథకాల ద్వారా లబ్ధి పొందు తున్న వారు క్రమం తప్పకుండా ఇక మీదట కూడా లబ్ధి పొందుతారని, అదే చంద్రబాబు మాయ మాటలు నమ్మితే ఉన్న పథకాలు మనకు రాకపోగా కొత్త పథకాలలో అర్హత లేదని మనకు పథకాలు లబ్ధి చందనివ్వకుండా చేయడం జరుగుతుందని కావున మంచి జరిగిన ప్రతి ఒక్కరు గుండెల మీద చేయి వేసుకొని ఆలోచన చేసుకొని మరొకసారి సీఎంగా జగనన్నను గెలిపించుకుందాం అని తెలియజేశారు. ఇకపోతే మా కుటుంబం గత 50 సంవత్సరాలుగా రాజకీయాలకే అంకితమైన కుటుంబం. మార్కాపురం నియోజకవ ర్గాన్ని ఏ విధంగా అయితే అభివృద్ధి చేశామో గిద్దలూరు నియోజకవర్గాన్ని కూడా అదే విధంగా అభివృద్ధి చేయడానికి కట్టుబడి ఉన్నానని మీకు వాగ్దా నం చేస్తు న్నాను, స్థానికంగా నీటి సమస్య ఉన్నదని ఎక్కువగా గిద్దలూరు ప్రజానీకం పలు కార్యక్రమాల్లో నా దృష్టికి తీసుకుని వచ్చారు. ఈ నీటి సమస్యని అధికారంలోకి వచ్చిన తరువాత మొట్టమొదటిగా పరిష్కరించడానికి నా బాధ్యతగా కృషి చేస్తానని, అదేవిధంగా నేను గిద్దలూరు నగరం లోనే నివాసం ఉంటున్నానని ప్రజ లకి కార్యకర్తలకు ఎల్లప్పుడు గిద్దలూరు లోనే అందు బాటులో ఉంటా నని, మీకు ఏ సమయంలోనైనా ఏ చిన్న అవసరం వచ్చినా సమస్య వచ్చిన నా దగ్గరికి అయినా రావచ్చు లేదంటే ఒక కబురు పంపితే నేనైనా మీ దగ్గరికి వచ్చి మీ సమస్యలు తీర్చడంలో భాగమ వుతానని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈనెల 13న ఉన్నాయని మీ అందరికీ తెలుసు, ఫ్యాను గుర్తుపై మీ అమూ ల్యమైన ఓటును వేసి గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను (కుందురు నాగార్జున రెడ్డిని) ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఆశీర్వదించి మళ్లీ మన ప్రభుత్వం ఏర్పాటు అయ్యేలా కృషి చేయాలని కోరారు.

## టిడిపిలో భారీ చేరికలు

వేటపాలెం, మేజర్‌న్యూస్: కొల్లూరి సీతారామరాజు ఆధ్వర్యంలో అక్కయ్యపాలెం పంచాయతీ నుండి వైసిపి పార్టీ 50 కుటుంబాలు సోమ



వారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి మద్దులూరి మాలకొండయ్యని మర్యాద పూర్వకంగా కలిసి తమ మద్దతు తెలియజేసి తెలుగుదేశం పార్టీలో చేరటం జరిగింది. వారిని కొండయ్య కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని వారిని కోరడం జరిగింది.

## ఎమ్మెల్యేగా ఉగ్ర గెలవాలని పూజలు

### - అమ్మవారికి పూజలు నిర్వహించిన గురజాల శ్రీనివాసులు

పామూరు, మేజర్‌న్యూస్: టిడిపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలవాలని శ్రీకుమ్మర శాలివాహన సంఘం అధ్యక్షులు గురజాల శ్రీనివాసులు ప్రజాపతి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిరుపతి జిల్లా సుళ్ళూరుపేటలో వెలసి ఉన్న శ్రీశ్రీశ్రీ చెంచాలమ్మ పరమే శ్వరి అమ్మవారిని సోమవారం దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, సతీమణి కవిత కుమారుడు జయ్ సింహారెడ్డి, కుమార్తె ఊహశ్రీల పేర్లతో ఉల్లెట్ల గోత్రం పేరు మీద అర్చన అభిషేకాలు నిర్వహించారు. నియోజకవర్గం అభివృద్ధిలో పరుగులు పెట్టాలంటే 13న జరుగు ఎన్నికలలో కనిగిరి ఎమ్మెల్యేగా ఉగ్ర నరసింహారెడ్డి అఖండ మెజార్టీతో గెలవాలని అమ్మవారిని ప్రార్థించారు. గుర్రం సత్యనారాయణ చౌదరి పాల్గొన్నారు.



## ఎన్నికల నిబంధనలను విధిగా పాటించాలి

### - సమస్యాత్మక గ్రామాల్లో పోలీసుల కవాతు

తాళ్లూరు, మేజర్‌న్యూస్: ఎన్నికల నిబంధనలను పాటించాలని ప్రతి ఒక్కరూ విధిగా పాటించాలని ఎస్సై వైవి రమణయ్య సూచించారు. మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన దారంవారిపాలెం, సోమర్పపాడు, శివరాంపురం, బొద్దికూరపాడు, లక్కవరం గ్రామాల్లో గురువారం పారా మిలిటరీ బలగాలు కవాతు నిర్వహించాయి. ఈ సందర్భంగా వైవి రమణయ్య మాట్లాడుతూ ఎన్నికల్లో ఓటు హక్కును ఓటర్లు స్వేచ్ఛగా వినియోగించుకోవాలని సూచించారు. ఎవరైనా ప్రలో భాలకు గురిచేస్తే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఎన్ని కల నేపథ్యంలో గ్రామాల్లో 144వ సెక్షన్ అమలులో ఉందన్నారు. ఎవరైనా ఎన్నికల విధులకు ఆటంకం కల్గించినా, అసాంఘిక కార్యకలా పాలకు పాల్పడినా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## టిడిపిలోకి 4 కుటుంబాలు

### - కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించిన పువ్వాడి



పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని దూబగుంట పంచాయతీలో నాలుగు కుటుంబాలు వైసీపీ వీడి టిడిపిలో చేరారు.దూబగుంట టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు దయండే శివశంకర్ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అందరూ కలిసి కట్టుగా పని చేసి 13న జరుగు సార్వత్రిక ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో ఉగ్ర నరసింహారెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దూబగుంట టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు దయిండే శివశంకర్, క్లస్టర్ ఇన్చార్జి గుంటుపల్లి శ్రీనివాసులు, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, దయండే తిరుపతయ్య, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# అరాచక దౌర్జన్యాలకు పాల్పడే వైకాపా కి తగిన గుణపాఠం చెప్పాలి

## జిల్లా పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు నూకసాని



పొదిలి, మేజర్ న్యూస్ : స్థానిక సామంతపూడి సామిల్ లో సోమవారం నిర్వహించిన విలేకరి సమావేశంలో జిల్లా పార్లమెంటు టిడిపి అధ్యక్షులు నూకసాని బాలాజీ మాట్లాడుతూ. అధికారంలోకి వస్తే మార్కాపురం జిల్లాగా, వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తి చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. పరిశ్రమలు కూడా ఏర్పాటుచేసి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందు . 5 సంవత్సరాల వైకాపా పాలనలో అక్రమ కేసులు భరించడం దౌర్జన్యలకు పాల్పడటం. ఎస్సీ యువకులను వేధించి శిరో ముండనం చేసి అవమానపరిచిన పార్టీ నాయకులకు ఎన్నికలకు బుద్ధి చెప్పాలని అన్నారు. ప్రభుత్వంలో సంక్షేమానికి 50% నిధులు ఖర్చు చేయడంతో పాటు అదేవిధంగా అభివృద్ధి చేయడం కూడా జరిగిందన్నారు. వైకాపా ప్రభుత్వ పాలనలో సంక్షేమం పథకాల పేరుతో బటన్ నొక్కడం మినహా అభివృద్ధి చేసింది ఏమి లేదని ఎద్దేవ చేశారు. కేవలం 25% నిధులే ఖర్చు చేశారన్నారు. ఆరు గ్యారంటీల పథకాలను టిడిపి అమలు చేయడం జరుగుతుందని, రానున్నది టిడిపి ప్రభుత్వమేనని, అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ఎన్నికలలో మార్కాపురం కూటమి అభ్యర్థి అయిన కందుల నారాయణరెడ్డిని ఎంపీ అభ్యర్థిగా మాగుంట శ్రీనివాస్ రెడ్డిలను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు సంఘ నాయకులు ఆవులూరి ఎలమంద, రాష్ట్ర బీసీ సెల్ నాయకులు బత్తుల వెంకటేశ్ యాదవ్, మాజీ శివాలయం చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు,మాజీ జడ్పిటిసి కాటూరి పెద్దబాబు, జిల్లా కార్యదర్శి ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, పొల్ల నరసింహారావు యాదవ్,జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ రసూల్, మల్లవరం మాజీ సర్పంచ్ మల్లారం వెంకటరావు, పోతారం టిడిపి నాయకులు ఓబయ్య, కల్లూరి సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేట వైసీపీ ప్రచారంలో కరణం గీత



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని కొత్తపేట గ్రామంలో జరిగిన ఎన్నికల ప్రచారం చీరాల వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్‌కు మద్దతుగా ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయవల్సిందిగా గడప గడపకు వెళ్లి ఎన్నికల ప్రచార కార్యక్రమం కరణం గీత,శాంతి ప్రియ లల్లెమ్మ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్తపేటలోని నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, మహిళలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆమంచిని కలిసిన వాడరేవు గ్రామస్థులు

చీరాల రూరల్, మేజర్ న్యూస్: మాజి శాసన సభ్యుడు అయిన ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆమంచి కృష్ణమోహన్‌ను వాడరేవు గ్రామస్థులు పలువురు గవిని అశోక్ ఆధ్వర్యంలో కలుసుకున్నారు. వేటపాలెం మండలం పందిళ్ళపల్లి క్యాంపు కార్యాలయంలో వాడరేవు గ్రామస్థులు పలువురు సోమవారం ఆమంచి కృష్ణ మోహన్‌ను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా గవిని అశోక్ మాట్లాడుతూ ఆమంచిని తిరిగి శాసన సభ్యుడుగా గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కారయక్రమంలో పల్లిబోయిన మురళి, పల్లిబోయిన వీరలంకయ్య, పల్లెబోయిన పోలిరెడ్డి, పల్లిబోయిన అంజిరెడ్డి, అక్కల శ్రీనివాసరెడ్డి, అక్కల అయ్యప్పరెడ్డి, ధోని శ్రీని వాసరెడ్డి, అక్కల వెంకటేష్, ధోని నారాయణరెడ్డి, కొక్కిలగడ్డ రాము, ఎం కొండలురెడ్డి, ఎం కోదండరెడ్డి, రాజేష్‌రెడ్డి, ధనుంజయ్‌రెడ్డి, పల్లెబోయిన వీరారెడ్డి, పల్లబోయిన ఈశ్వరమ్మ, ధోని చంద్రలీల, కుమారి, అశోధి తిరుపతమ్మ, కావూరి యానాదమ్మ, కావూరి ఆదిలక్ష్మి, నక్క ఇంద్రమ్మ, కావూరి నాగేంద్ర, కావూరి శ్రీను, నక్క మహాలక్ష్మి, నక్క రమణ, నక్క పోలేరు, పిట్టు గోవిందమ్మ, అక్కల ధనలక్ష్మి, అక్కల నాగమల్లేశ్వరి, యామ మంగమ్మ, అక్కల ధనలక్ష్మి, అక్కల నాగమల్లేశ్వరి, మాయ మంగమ్మ, ఎం తిరుపతమ్మ, మరి రమణ, వారి శివపార్వతి, నక్క వెంకటేశ్వరమ్మ, అక్కల శ్రీనివాసమ్మ, పల్లెబోయిన శిరీష, పల్లెబోయిన ధనలక్ష్మి, పల్లెబోయిన కొండమ్మ, పల్లెబోయిన మాధురి, ఎం పుష్పాలు, పి భవాని, పి ఉషారాణి, కావూరి నాగరాజు, అక్కల విజయ, శేషమ్మ, దుర్గారెడ్డి, అక్కల వాసంతి, పి తిరుమల తదితరులు పాల్గొన్నారు.



## ఉమ్మడి కూటమి విజయమే మేలు

చీరాల, మేజర్ న్యూస్: ప్రజలకు ఉమ్మడి కూటమి విజయం వలన ఎంతో మేలు జరుగుతుందని ఆ పార్టీ నాయకులు అన్నారు. మండలంలోని ఈపూరుపాలెం గ్రామంలో సోమవారం ఉమ్మడి కూటమి నాయకులు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు సంక్షేమ పథకాల కరపత్రాలను ప్రజలకు అందజేసి, ఎమ్మెల్యేగా ఎంఎం కొండయ్యను, బాపట్ల పార్లమెంట్ అభ్యర్థిగా తెన్నేటి కృష్ణప్రసాద్‌ను, ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడును గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంతో గుద్దంటి చంద్రమౌళి, సాంబయ్య, జగదీష్, గుర్రం వెంకటేశ్వర్లు తదితర టిడిపి, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## వైసీపీలోకి భారీగా చేరికలు

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: శాసన సభ్యుడు కరణం బలరాం కృష్ణమూర్తి మరియు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్‌బాబులు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆకర్షితులైన పలు పార్టీల నాయకులతో వైసీపీలోకి చేరారు. స్థానిక రామకృష్ణాపురం లోని క్యాంపు కార్యాలయంలో సోమవారం కర్రెద్దుల సురేష్ ఆధ్వర్యంలో దళిత సోదరులు కాంగ్రెస్ పార్టీని వీడి వైసీపీలోకి చేరారు. ఈ సందర్భంగా వైసీపీలోకి చేరిన నాయకులకు శాసన సభ్యుడు కరణం బలరాం పార్టీ కండువాను కప్పి సాధరంగా పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ కోటేశ్వరరావు, దేవరకొండ శ్రీను, సుబ్బారెడ్డి, గుత్తి ధనుంజయ్‌రావు, దేవర రమేష్, వల్లాగి జగన్, పేరం బాబు, పద్మ, లక్ష్మయ్య, సంజీవులు, దేవరకొండ శ్యాంబాబు, మూకిరి అంజి, పొట్లూరి కళ్యాణం, లక్ష్మి తదితర వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమనులు పాల్గొన్నారు.



## ఉమ్మడి కూటమిని గెలిపించండి

చీరాల, మేజర్ న్యూస్: ప్రజలందరూ తమ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి ఉమ్మడి కూటమిని అఖండ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎం కొండయ్య కోరారు. స్థానిక ఆర్ఆర్ రోడ్డు, బెస్తపాలెం, కొట్లబజారులలో నాయకులతో కలిసి ఎంఎం కొండయ్య సోమవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భం గా ఎంఎం కొండయ్య మాట్లా డుతూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి, ఎమ్మెల్యేగా నన్ను, బాపట్ల పార్లమెంట్ అభ్యర్థిగా తెన్నేటి కృష్ణప్రసాద్‌ను, ముఖ్యమంత్రిగా నారా చంద్ర బాబునాయుడును గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గజవల్లి శ్రీనివాసరావు, ఎంఆర్ఎఫ్ రమేష్, తుపాకుల రఘునాథ్‌బాబు, కోంద్రు రత్నబాబు తదితర టిడిపి, జనసేన, బీజేపీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.



### ఆగిన పెన్షన్ ఆందోళనలో వృద్ధురాలు

పొదిలి, మేజర్ న్యూస్ : ప్రతి నెల వస్తున్నపించను ఒక్కసారి గా ఆగిపోవడంతో ఓ వృద్ధురాలు ఆందోళనకు గురైన సంఘటన స్థానిక నగర పంచాయతీలోని ఆరో వార్డు లో చోటు చేసుకుంది. ఆరోవార్డులో ఉన్న మామిళ్ళపల్లి నర్సమ్మ వృద్ధాప్య పెన్షన్ ను బ్యాంకు ఖాతాలో జమ చేసినట్లు అధికారులు తెలిపారు. 6సంవత్సరాలనుండి పెన్షన్ తీసుకుంటున్నా, ప్రభుత్వం నూతనంగా తీసుకున్న నిర్ణయం వల్ల అకౌంట్ లో పడుతుంది అని అధికారులు చెప్పగా 1తారీకు నుండి బ్యాంకు పాసుబుక్ తీసుకుని బ్యాంకు చుట్టూ తిరిగింది కానీ ప్రభుత్వం ఇచ్చే పెన్షన్ అకౌంట్ లో జమ కాలేదు సచివాలయం అధికారులను సంప్రదిస్తే రెండవ లిస్ట్ లో శనివారం నీపేరు వచ్చింది అని చెప్పారు, ఆదివారం సెలవు కావడం వలన సచివాలయం లేదు. సోమవారం సచివాలయం కు వెళితే వెల్ఫేర్ ఆఫీసర్ సుబ్బారావు, లిస్ట్ లో మీ పేరు ఉంది కానీ పై అధికారులు యాప్ ఆపేసారు, మిగిలిన పెన్షన్ నిధులు సరెండర్ చేయమన్నారని,అందువల్ల మేము మీకు పెన్షన్ ఇవ్వలేక పోతున్నాం అని చెప్పారని ఆమె వాపోయింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల వృద్దులు ఒక నెల పెన్షన్ కోల్పోయిన పరిస్థితి. "ప్రభుత్వం చెప్పున్నది ఒకటి చేస్తున్నది మరొకటి అని పెన్షన్ దారులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.



# కందుల గెలుపు ఖాయం

## - టిఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి



పొదిలి, మేజర్ న్యూస్: మార్కాపురం నియోజకవర్గ టిడిపి అభ్యర్థి కందుల నారాయణరెడ్డి గెలవడం పక్కాఅని టిఎన్ఎస్ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ బాషా సోమవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలిపారు. రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వం త్వరలో వస్తుందని అక్కడ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వడం ఖాయం అని ఇక్కడ నారాయణరెడ్డి శాసనసభ్యులుగా కందుల నారాయణరెడ్డి గెలుపు ఖాయం అని గౌస్ బాషా తెలిపారు మార్కాపురం నియోజకవర్గంలో సుమారు 20వేల ఓట్ల మెజారిటీతో భారీ గెలుపుతో కందుల నారాయణరెడ్డి గెలుస్తారని టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్.గౌస్ బాషా తెలిపారు రాముడుకి తోడుగా వెన్నంటే ఈ తమ్ముడు ఉన్నాడని అన్న కందుల నారాయణరెడ్డి గెలుపు కోసం ఎంత కష్టమైనా పడతా అని టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్.గౌస్ బాషా అన్నారు త్వరలోనే తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి, శాసనసభ్యుల అభ్యర్థి కందుల నారాయణరెడ్డి గెలుపుతో అభివృద్ధి పనులు చేపడతారని తెలిపిన టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్.గౌస్ బాషా ధీమా వ్యక్తం చేశారు,

# ఇంటింటి ప్రచారంలో టిడిపి నాయకులు

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని పి.నాగులవరం గ్రామం నుంచి కనిగిరి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఉగ్ర నరసింహ రెడ్డి గెలుపు కోసం నాగులారం, జాళ్లపాలెం, జంగంపల్లి, పూలుకుంట్ల, వెదుళ్లచెరువు, మరపుగుంట్ల గ్రామాల్లో సోమవారం నాడు మండల టిడిపి అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, నియోజకవర్గ అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్ రెడ్డి, మండల మాజీ తెలుగుదేశం అధ్యక్షులు శ్యామల కాశిరెడ్డి, మాజీ సింగల్ విండో అధ్యక్షులు బీరం వెంకటేశ్వర్ రెడ్డి, వెలిగండ్ల ఎంపిటిసి చిలకల వెంకటేశ్వర్ రెడ్డి, మండల రైతు అధ్యక్షులు విస్తృతంగా ప్రజా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి మేనిఫెస్టోను వివరించి సిక్స్ ప్యాక్‌లను ఈవీఎంలలో ఉన్న మొదటి గుర్తును సైకిల్ గుర్తును చూపించి ప్రచారం నిర్వహించారు. ఒంగోలు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డికి ఈఎంలో నాలుగో గుర్తు నువ్వు చూపించి ఓట్లు ని ఎలా చేయాల్సి ఉన్నది ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రమణారెడ్డి ఆయా గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.



# 20 కుటుంబాలు వైసీపీలో చేరిక

తాళ్లూరు, మేజర్‌న్యూస్: తాళ్ళూరు మండలం సోమవరప్పాడు ఎస్సీ కాలనీ నుండి 20 కుటుంబాలు టీడీపీ నుండి వైసీపీలోకి గూడా శ్రీధర్ రెడ్డి, గూడా ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ ఇంచార్జి చిన్నపురెడ్డి మస్తాన్ రెడ్డి, జిల్లా కో ఆప్షన్ మెంబర్ షేక్ ఆదాం షరీఫ్ (బుజ్జి), జిల్లా యూత్ ప్రధానకార్యదర్శి భీమిరెడ్డి నాగమల్లేశ్వరరెడ్డి, నాగంబొట్లపాలెం సొసైటీ ఛైర్మన్ యాడిక యలమందారెడ్డి, మాజీ గుంటిగంగమ్మ ఛైర్మన్ కటకంశెట్టి శ్రీనివాసరావు, మాజీ జిల్లా యూత్ ప్రధానకార్యదర్శి జక్కుల రామకృష్ణ, మాజీ సర్పంచ్ పేరుపాక కోటేశ్వరరావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పూనూరి దేవదానం, యత్తపు మధుసూదన్ రెడ్డి, సింగారెడ్డి శ్రీనివాసరెడ్డి, గోపు శ్రీనివాసరెడ్డి, దయానందం, మరియరాజు తదితరులు పాల్గొన్నారు.



# టిడిపిలోకి 20 కుటుంబాలు

బల్లికురవ, మేజర్‌న్యూస్: మండలంలోని కొణిదెన గ్రామ ఎస్సీ కాలనీకి చెందిన 20 కుటుంబాలు సోమవారం అద్దంకి నియోజకవర్గం



శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ సమక్షంలో వైసిపిని వీడి టిడిపిలోకి చేరారు. వీరిలో జడ్రాజుపల్లి పెద్దవీరయ్య, సుధాకరరావు, పోతురాజు, అక్కయ్య, దానియేలు, సుబ్బయ్య, గిల్లా పేరయ్య, గిల్లా అబ్రహం, వెంకయ్య, పెద్ద రత్తయ్య తదితరులకు గొట్టిపాటి రవికుమార్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాలి - కూటమి అభ్యర్థులను గెలిపించాలి

## బాపట్ల పార్లమెంట్ తెదేపా ఎన్నికల సమన్వయకర్త డాక్టర్ బాచిన చెంచుగరటయ్యా





అద్దంకి, మేజర్ న్యూస్: రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని తెదేపా బాపట్ల పార్లమెంటు ఎన్నికల సమన్వయకర్త డాక్టర్ బాచిన చెంచుగరటయ్య అన్నారు. సింగరకొండ రహదారిలోని తన క్యాంపు కార్యాలయం వద్ద సహచరులతో కలసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్ల కాలంలో జరిగిన నిరంకుశ పాలన, కక్షసాధింపు చర్యలు చూస్తుంటే 1977 నాటి ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ విధానాన్ని తలపించిందన్నారు. ప్రత్యర్థి రాజకీయపార్టీల నేతల్ని,ప్రజల్ని భయ పెట్టి లొంగదీసుకోవటానికి ప్రయత్నించారన్నారని, ప్రత్యర్థుల ఆర్థిక మూలాలపై దెబ్బకొట్టేందుకు అధికార యంత్రాంగాన్ని బాగా వాడుకున్నారని అన్నారు. కేవలం బటన్ నొక్కడంలో ఉన్న శ్రద్ధ ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధిపై లేకుండా పోయిందన్నారు. ఐదు సంవత్సరాల పాలనలో మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా ఎదురు చెప్పేపరిస్థితి లేదన్నారు. ఒకవేళ ఎవరైనా సలహా ఇవ్వాలని చూసినా, వినిపించుకోలేదన్నారు. కొరిశపాడు యర్రం చిన్నపోలిరెడ్డి ఎత్తిపోతల పథకం 70 శాతం పైగా పూర్తయి నిలిచిన విషయాన్ని తాను ఎన్నో సార్లు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఫలితం లేకుండా పోయిందన్నారు.నీటిపారుదలశాఖలో కనిష్టంగా రూ. 5 లక్షల విలువైన పనులు కూడా చేపట్టలేకపోయనట్లు వివరించారు. ప్రజల మనోభావాలకు వ్యతిరేకంగానే ఐదేళ్ల పాలన సాగిందన్నారు. రాష్ట్రంలో అధికారం చేపట్టిన తరువాత ప్రజావేదిక కూల్చివేతతో ముఖ్యమంత్రి మనస్తత్వ బట్టబయలు అయిందన్నారు. రాజధాని ఎక్కడ అంటే చెప్పుకోలేనిపరిస్థితిలో రాష్ట్ర ప్రజానీకం ఉన్నారని తెలిపారు. ఇటీవల కొత్తగా తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ చట్టం ప్రజలపై తీవ్రంగా ప్రభావం చూపుతుందని, భవిష్యత్తులో భూములు తనఖా పెట్టి రుణాలు పొందాలంటే జిల్లా అధికారుల నుంచి అనుమంతి పొందాల్సి ఉందన్నారు. ఇంతటి భయంకరమైన చట్టంగురించి ప్రజల్లో చైతన్యం తీసుకోవాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో 140-150 సీట్లతో కూటమి ప్రభుత్వం ఏర్పడటం ఖాయమన్నారు. బాపట్ల జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో కూటమి అభ్యర్థుల విజయం సాధించనున్నట్లు తెలిపారు. అద్దంకిలో ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ గతంలో ఎపుడూ లేనివిధంగా 25 వేల ఓట్లకు పైగా మెజార్టీ సాధించడం ఖాయమన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ బాచిన చెంచుప్రసాద్,మండల నాయకులు సాదినేని మస్తాన్ రావు, చింతల పేరయ్యచౌదరి, రావి శ్రీధర్, యర్రం శ్రీనివాసరెడ్డి, సందిరెడ్డి రమేష్, న్యాయవాది.నాదెండ్ల దశరథరామయ్య, ధూళిపాళ్ళ చిరంజీవి,మాదాల రామాంజనేయులు, తదితరులు ఉన్నారు.

# ఈవీఎం పై అవగాహన

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని విధుల చెరువులో వాలెట్ నమూనాను డోర్ టు డోర్ అవగాహన నిర్వహిస్తు ఒకటో నెంబర్ సైకిల్ గుర్తుపై నొక్కి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి భారీగామెజార్టీతో గెలిపించాలని మాజీ డిసిఎంఎస్ ఛైర్మన్ బీరం వెంకటేశ్వర్లు రెడ్డి, టిడిపి నాయకులు గ్రామ పెద్దలు డోర్ టు డోర్ తిరుగుతూ ఈవీఎంలపై అవగాహన కల్పిస్తూ విస్తృత ప్రచారం చేయటం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి అధ్యక్షులు తగరం అంకయ్య, ముక్కు వెంకటనారాయణ రెడ్డి, రెడ్డెం వెంకటనారాయణ రెడ్డి, ముక్కు లక్ష్మీనారాయణ రెడ్డి, సంపతి రాజగోపాల్ యాదవ్, గంజి రామ్ రెడ్డి, సీతన బోయిన రమణయ్య యాదవ్, పందేళ్ళ రామయ్య యాదవ్, తగరం యేసయ్య, కాటిపోగు బర్నయ్య, కాటుపోగు రాజు, తగరం మోహన్, చాగలమర్రి ఎజ్రా, తగరం లోకయ్య, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని అవగాహన డోర్ టు డోర్ తిరుగుతూ ఈవీఎంపై అవగాహన కలగజేయడం జరిగినది.



# సైకిల్ గుర్తుకు ఓటేసి గొట్టిపాటి లక్ష్మిని గెలిపించండి

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు గంగవరం గ్రామంలో దర్శి నియోజకవర్గ కూటమి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి విజయాన్ని ఆకాంక్షిస్తూ విజయాన్ని చేకూరే విధంగా ప్రతి ఒక్కరు సైకిల్ గుర్తు పై ఓటు వేసి గొట్టిపాటి లక్ష్మిని అఖండ మెజార్టీతో గెలిపించాలని గొట్టిపాటి లక్ష్మి తల్లి గొట్టిపాటి పద్మావతి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలో



ఇంటింటికి తిరిగి గొట్టిపాటి లక్ష్మి మీ ఇంటి ఆడబిడ్డ లాగా ఆదరించి మీ కష్టసుఖాల్లో పాలుపంచుకునే వ్యక్తి లక్ష్మి కాబట్టి ప్రతి ఒక్కరు లక్ష్మికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి లక్ష్మిని గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల సమన్వయకర్త ఎర్రంశెట్టి చిరంజీవి, జనసేన వీర మహిళ సుజాత, ఒంగోలు పార్లమెంటు కార్యవర్గ సభ్యులు సుబ్బయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు రామ లక్ష్మయ్య, జనసేన నాయకులు తూము రవి కుమార్, తోట కృష్ణ, టిడిపి నాయకులు గోపి రెడ్డి వెంకటేశ్వర రెడ్డి (చందన ), సానే ఆంజనేయులు, బద్దుల శీను, గూడ పుల్లారెడ్డి, గిరిబాబు, వై.కాశి రెడ్డి, బి.కార్తిక్, షేక్ మీరా మొహిద్దీన్, డానీ, వై.సురేశ్, సానే సురేశ్, వై.సుధాకర్ రెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

# ఉగ్ర అన్నకే మా ఓటు

## - విక్టరీ సింబల్ చూపిస్తున్న ఆకుపాటి వెంకటేష్

పామూరు, మేజర్‌న్యూస్: ఈ నెల 13న జరుగు సార్వత్రిక ఎన్నికలలో మా మొదటి ఓటు టిడిపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కే అంటూ పట్టణ రెండవ ప్రాదేశిక ఎంపీటీసీ సభ్యులు డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ తెలిపారు. మేము వేసే తొలి ఓటు రాష్ట్ర రాజధానిని నిర్మించాలి, రాష్ట్ర భవిష్యత్తుకి దిక్సూచిగా మారాలి, ఇతర రాష్ట్రాల వారు ఉద్యోగాల కొరకు ఆంధ్రప్రదేశ్ రావాలి ఇవన్నీ జరగాలంటే నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. నూతనంగా ఓటరుగా నమోదైన పలువురు యువకులు సోమవారం ఆకుపాటి క్యాంపు కార్యాలయంలో భేటీ అయ్యారు. రాష్ట్రంలో సుమారు 40 లక్షల మంది నూతనంగా ఓటు హక్కును పొందారని నూతనంగా ఓటు హక్కు కలిగిన వారిలో 80 శాతం మంది వన్ సైడ్ గా పవన్ కళ్యాణ్ కు అండగా నిలవబోతున్నారని ప్రతి సర్వే నివేదికలు వస్తున్నాయన్నారు. పట్టణంలోని వివిధ సామాజిక వర్గాలకు చెందిన పలువురు యువకులు స్థానిక ఆకుపాటి క్యాంపు కార్యాలయం నందు ఆకుపాటిని మర్యాదపూర్వకంగా కలిసి వారి సంఘీభావాన్ని తెలిపారు. ఈ సందర్భంగా ఆకుపాటి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిని కోరే ప్రతి ఒక్కరూ కులమతాలకు, ప్రాంతాలకు, అతీతంగా ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించాలని సూచించారు. గడచిన ఐదేళ్ల లో జరిగిన నష్టాన్ని చదువుకున్న ప్రతి ఒక్కరూ గ్రహించి, మరొకసారి పొరపాటు జరిగే అవకాశం ఇవ్వకుండా రాష్ట్ర భవిష్యత్తు ఏకైక లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. యువకులు ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా ఒకటే నినాదం రాష్ట్ర భవిష్యత్తు, విద్యా ఉద్యోగ అవకాశాలు కోసం యువకులు కంకణ బద్ధులై పనిచేయాలన్నారు. వివిధ సర్వేల ద్వారా 130 పైగా అసెంబ్లీ స్థానాలను టిడిపి కూటమి గెలుచుకునే అవకాశం ఉందన్నారు.



# ఈదురు గాలులకు నేలకొరిగిన 400 అరటి చెట్లు

## - రూ.70 వేల ఆస్తి నష్టం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని బురుజుపల్లె తాండాలో వీచిన ఈదురు గాలులకు ముండ్లపాడు గ్రామ బోర్ మోటార్ మెకానిక్ నల్లగట్ల వెంకట నర్సయ్యకు చెందిన 3 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న అరటి పంటలో దాదాపు 400 అరటి చెట్లు విరిగినవి. 70వేల రూపాయల మేర ఆస్తి నష్టం జరిగిందని చెబుతున్న రైతు. అలాగే తన సాగులో ఉన్న మామిడి తోటలో మామిడి పండ్లు నేల రాలి తీవ్ర నష్టాన్ని కలిగించాయని వెంకట నర్సయ్య ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## టిడిపికి మద్దతుగా నాయకుల ప్రచారం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: తెలుగుదేశం బిజెపి జనసేన ఉమ్మడి నాయకత్వంలో టీడీపీ అభ్యర్థులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, మాగుంట శ్రీనివాసులురెడ్డిలను ఆశీర్వదించి గెలిపించాలని ఎన్డీఏ కూటమి నాయకులు సోమవారం మండల కేంద్రమైన సిఎస్ పురం పట్టణంలో ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు నాయకత్వంలో టీడీపీ ఉమ్మడి ప్రభుత్వంతో



రాష్ట్రాభివృద్ధి ప్రజల ఆర్థిక సంక్షేమం అభివృద్ధి చెందు తుందని టిడిపి ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు అదేవిధంగా ఇటీవల ఎన్డీఏ ఉమ్మడి మేనిఫెస్టోలో ప్రకటించిన సంక్షేమపథకాలపై ప్రజలకు వివరించి రాష్ట్రంలో రామరాజ్యం పారదర్శకపాలన కావాలంటే తెలుగుదేశం అభ్యర్థులను ఆశీర్వదించి ప్రతిఒక్కరు సైకిల్ గుర్తుపై ఓటువేసి గెలిపించాలని వివరించి కరపత్రాలు అందించారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ పి.నరసయ్య, జనసేన అధ్యక్షుడు జానపాటి రాజా, టీడీపీ పట్టణ అధ్యక్షుడు తోట చిన్నా, యువనేత మన్నేపల్లి కార్తీక్ నాయుడు, బి.మల్లికార్జున, యస్.సాయి, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వగ్గంపల్లి బీసీ కాలనీలో ఇంటింటా ప్రచారం

పామూరు, మేజర్‌న్యూస్: 13న జరుగు సార్వత్రిక ఎన్నికలలో టిడిపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డిలను అఖండ మెజారిటీతో గెలిపించాలని వగ్గంపల్లి టిడిపి నేతలు ఓటర్లను కోరారు. టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు బైరెడ్డి నాగార్జున రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం సాయంత్రం మండలంలోని వగ్గంపల్లి గ్రామంలోని బీసీ కాలనీలో టిడిపి శ్రేణులు



ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటి తిరిగి టిడిపి మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు దేవనబోయిన సుబ్బయ్య, చావా సుబ్బారావు, ఉప్పుగండ్ల రమేష్, బైరెడ్డి సుధాకర్ రెడ్డి, ఎలికా నాగశేషులు,పారా వెంకటేశ్వర్లు, బైరెడ్డి నాగిరెడ్డి, బైరెడ్డి రమణారెడ్డి, బైరెడ్డి వెంకటేశ్వర్లు (తుపాన్ రెడ్డి), ఉప్పుగండ్ల సురేష్, షేక్ సుభాని, షేక్ రసూల్, మల్లెల రాజారావు, పూనూరి జాను, చందలూరి నాగేశ్వరరావు, మన్నే కొండపనాయుడు, బైరెడ్డి కొండారెడ్డి, కందుల రమణయ్య, చందలూరు సుధాకర్, ముక్కు తిరుపతయ్య, పాలేటి దానం, పాలేటి ఆశీర్వాదం, పాలేటి ఆంథోని, గంధం ఏలియా, ఎండ్లూరి శ్యామల్ రావు, పూనూరి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## గాలివానకు అరటి చెట్లు నేలమయం

బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని బేస్తవారిపేట పంచాయతీలోని సోమవారిపేటలో సోమవారం గాలితో కూడిన వర్షం పడటంతో బేస్తవారిపేటలో అరటి చెట్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. పప్పులు బాబు అనే రైతు సుమారు రెండున్నర ఎకరా



పొలం కౌలుకు తీసుకొని అరటి తోట వేసుకోగా అకాల వర్షంతో చేతికొచ్చిన పంట గాలికి విరిగిపడడంతో రైతు పెట్టుబడి అంతా పెట్టి చేతికి వచ్చిన పంట చేజారడంతో ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని రైతు బాధతో ఆవేదన వ్యక్తం చేశారు. మరికొందరు రైతులు అరటి తోటలు భారీగా పడిపోవడంతో రైతులందరూ తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## టిడిపిలోకి 10 కుటుంబాలు

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తాళ్లూరు గ్రామానికి చెందిన ఎస్సీ కాలనీలోని పది కుటుంబాల వారు వైసీపీ పార్టీని వీడారు. వీరు టీడీపీలో చేరడానికి ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు కీలంగా వ్యవహరించారు. సోమవారం టీడీపీ కూటమి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మీ భర్త లలిత్ సాగర్ సమక్షంలో దర్శిలోని ఆయన నివాసంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి లలిత్ సాగర్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో దాసరి భాస్కరరావు, సుబ్బారావు,



మోజస్, నెల్లూరి దానియేలు, కందుల కోటయ్య, అనుపర్తి యాకోబు, కొత్తపల్లి నాజరేయుడు, పైడి పోగు జాన్ స్టాన్, కోటేశ్వరరావు వారికి చెందిన కుటుంబాలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, నాయకులు ఐ.శ్రీనివాసరెడ్డి, అనుపర్తి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# పెదపవనిలో ఇంటూరి ప్రచారం అదుర్స్

లింగసముద్రం, మేజర్‌న్యూస్: లింగసముద్రం మండలం పెద్దపవని గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రచారం దద్దరిల్లింది. టిడిపి జనసేన బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావుకు మూడు పార్టీల నేతలు, కార్యకర్తలు, ప్రజలు ఆత్మీయ స్వాగతం పలుకుతూ సందడి చేశారు. మంచి మనసున్న మా మనిషి నాగేశ్వరరావుకు అండగా నిలబడి





ఎన్నికల్లో గెలిపించుకుంటామని చెప్పారు. పెదపవని గ్రామంలో ఎక్కువగా నివసించే ముస్లిం మైనారిటీ, బలహీన వర్గాల వారందరికీ రాబోయే ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అందిస్తామని నాగేశ్వరావు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వేణుగోపాలస్వామి ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ ముత్తినేని వెంకటేశ్వర్లు, మల్లికార్జున, సుబ్బారావు, భాను తదితరులు వైసీపీని వీడి టిడిపిలో చేరారు. గ్రామ పార్టీ అధ్యక్షులు గొర్రెపాటి సాంబయ్య, మాజీ ఎంపీపీ గూడూరి కల్పన, నియోజకవర్గ ముస్లిం మైనారిటీ సెల్ అధ్యక్షులు నాయబ్ రసూల్, షేక్ రఫీ, కిలారి కొండప నాయుడు, రామిశెట్టి మాలకొండయ్య, కరీముల్లా, బొప్పూరి సిద్దయ్య, సత్తెనపల్లి కొండలరావు, సత్తెనపల్లి రాఘవేంద్ర, పందల వినయ్, జనసేన నాయకులు కోటిపల్లి దినేష్, మలిశెట్టి మనోహర్, సామాను అఖిల్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపితోనే మనకు భవిష్యత్

- సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ఉగ్ర పిలుపు
- మా తండ్రిని ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తాం
- రోడ్ షోలో ఎమ్మెల్యే అభ్యర్థి ఉగ్ర, తనయుడు, కుమార్తె



పామూరు, మేజర్‌న్యూస్: వారం రోజుల్లో జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి ఓటు వేస్తే మన భవిష్యత్తు కోసం వేసినట్టేనని అదే వైసీపీకి ఓటు వేస్తే మన వినాశనానికి వేసినట్టేనని టిడిపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం సాయంత్రం టిడిపి రోడ్ షో నిర్వహించారు. రోడ్ షోలో ఉగ్ర నరసింహారెడ్డి, తనయుడు జయ సింహారెడ్డి, కుమార్తె ఊహ శ్రీ ఎన్నికల రోడ్ షోలో పాల్గొన్నారు. టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు భారీగా తరలి వచ్చారు. రోడ్ షో నిర్వహిస్తున్న తరుణంలో ఓటర్లు భవనాలు ఎక్కి రాబోయే ఎన్నికల్లో మాఓటు సైకిల్‌కే అంటూ విక్టరీ సింబల్ ఓటర్లు చూపించారు. పట్టణంలోని అంకాలమ్మ వీధి నుంచి ప్రారంభమైన రోడ్ షో పురవీధులలో కొనసాగింది. టీడీపీ మేనిఫెస్టో పథకాలను వివరిస్తూ తన తండ్రి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి, ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి లకు రెండు ఓట్లు సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. నియోజకవర్గంలోని గ్రామాలు కూత దూరంలో వెనుకబడి ఉన్నాయని పల్లె సీమలు అభివృద్ధిలో బాటలో పయనించాలంటే కూడలి అభ్యర్థులను గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సందర్భంగా రోడ్ షోలో టిడిపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్ రాష్ట్రానికి తీరని నష్టం చేకూర్చాలని రాష్ట్రం తిరిగి అభివృద్ధిలో పరుగులు పెట్టాలంటే సుదీర్ఘ అనుభవం కలిగిన నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, బొల్లా నరసింహారావు, ఆకుపాటి వెంకటేష్, సయ్యద్ అమీర్ బాబు, పువ్వాడి రామారావు పువ్వాడి వెంకటేశ్వర్లు (బెంగళూరు), అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, గుంటుపల్లి శ్రీనివాసులు, షేక్. గౌస్ బాషా, డివి మనోహర్, పందిటి హరీష్, కొండిశెట్టి రమణయ్య, షేక్ .సందాని, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా జరిగిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

అద్దంకి, మేజర్ న్యూస్: అద్దంకిలో సోమవారం జరిగిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగింది. అద్దంకి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఫెసిలిటేషన్ కేంద్రం వద్ద ఏడు పోలింగ్ బూత్ లను ఏర్పాటు చేశారు. రెండు రోజులుగా జరుగుతున్న తపాలా ఓట్ల పోలింగ్ ప్రక్రియ సోమవారం కొనసాగింది. తపాలా ఓట్లు పొందిన వారిలో పీవో, ఏపీవో, ఓపీవోలు కలిపి 1912 మంది ఉండగా రెండురోజుల పాటు జరిగిన పోలింగ్లో 1354 మంది ఓటు హక్కు వినియోగించుకుని 71శాతంపోలింగ్ సాధించారు. 7,8 తేదీలతో తపాలా ఓట్ల వినియోగం ప్రక్రియ ముగియనుంది. అద్దంకి పోలింగ్ కేంద్రం వద్ద ఆరంభంలో కొంత హడావిడినెలకొంది. తెదేపా, స్వతంత్ర అభ్యర్థుల తరపున ఏజెంట్లు అధికంగా కేంద్రంలో ఉన్నారని, తమకు కూర్చునేందుకు అవకాశం లేకుండా పోయిందని వైకాపా అభ్యర్థి ఏజెంట్లు ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన రిటర్నింగ్ అధికారి టివీ సునీల్, సీఐ పి కృష్ణయ్య తిరిగి సమస్యపునరావృతం కాకుండా చూసారు. తపాలా ఓట్ల ప్రక్రియ ఉదయం ఏడు గంటలకు ప్రారంభమవుతుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అయితే ఆది, సోమవారాల్లో ఉదయం పది గంటలుతరువాత ప్రారంభం కావటం విశేషం. ఆదివారం నాటి పోలింగ్ సందర్భంగా వైకాపా అభ్యర్థి పాణెం చిన్న హనిమిరెడ్డి కేంద్రంలోకి రావటం, ఓటర్లకు నమస్కరించడం వంటి సంఘటనలు చోటుచేసుకున్నారు. ప్రత్యర్థి రాజకీయపార్టీ ఏజెంట్లు అభ్యంతరంతో సమస్య ఏర్పడింది. అలాంటి సమస్యలు ఉత్పన్నంకాకుండా ఉండేందుకు సోమవారం ఉదయం ఏడుగంటలకే పోలీసులు బందోబస్తు నిర్వహించారు. గుర్తింపు కార్డులు లేని వారిని పోలింగ్ కేంద్రం వద్దకు అనుమతించలేదు. ఎండ తీవ్రత కారణంగా ఉదయం పూట ఓటు వేద్దామని వచ్చిన ఉద్యోగులు వెనక్కు వెళ్లారు. మధ్యాహ్నం ఓటుహక్కు వినియోగించుకున్నారు.

## చెవిరెడ్డి,అన్నా రాంబాలను గెలిపించండి

- ఎన్నికల ప్రచారం నిర్వహించిన తాతా సిందూరి,దోర్నాల వరలక్ష్మమ్మ

పొదిలి,మేజర్‌న్యూస్: ఒంగోలు వైకాపా పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని, మార్కాపురం ఎమ్మెల్యే అభ్యరి అన్నా వెంకట రాంబాబులను గెలపించాలని అన్నా సమీప బంధువు,తాతా సత్యన్నారాయణ కుమార్తె అన్నా లక్ష్మీ సింధూరి,మండల మహిళా నాయకులు దోర్నాల వరలక్ష్మమ్మలు



కోరారు.సోమవారం 16వ వార్డులో వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైకాపా ఐదేళ్ళ పాలనలో అందించిన సంక్షేమ పథకాలను వారు ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు వివరించారు.ప్రజలకు సంక్షేమ పథకాలు ఎధావిదిగా కొనసాగాలంటే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మరోమారు అధికారంలోకి రావాలన్నారు.చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి,అన్నా రాంబాబులను గెలిపించాలని అభ్యర్థించారు..కార్యక్రమంలో నగర పంచాయతీ వైకాపా కన్వినర్ షేక్ నూర్జహాన్‌బేగం,మాజీ ఎంపిటిసి షేక్ గౌసియాబేగం,తాతా హరిత,తాతా మాధవి,మోరా అరుణ,మోరా సుబ్బమ్మ,దేవిరెడ్డి పుష్పాసుబ్బారెడ్డి,దేవిరెడ్డి రమాంజనేయులు, వరికూటి శిరీషా,గుంటూరి అనురాధ,ఎం శ్రావణి,పుష్ప,ఉడుముల రమణమ్మ,పద్మ,దోర్నాల మౌనిక,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పోలీసుల కవాతు

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః త్వరలో జరగనున్న సాధారణ ఎన్నకల నేపథ్యంలో చీమకుర్తి సి.ఐ.ఓ.దుర్గా ప్రసాదు ఆధ్వర్యంలో చీమకుర్తి మండల పరిధిలోని పలు గ్రామాలల్లో పోలీసు కవాతు నిర్వహించారు. ఇందులో భాగంగా మండల పరిదిలోని పిడతలపూడి, రామచంద్రాపురం, జి.ఎల్.పురం, కంభంపాడు,



పులికొండ, బూసరపల్లి, పులికొండ, ఏలూరివారిపాలెం, చీమకుర్తి గ్రామాలల్లో కేంద్రబలగాలు, స్థానిక పోలీసులతో కవాతు నిర్వహించి ఎన్నికలపై అవగాహన కల్పించారు. ఎన్నికల్లో ఎలాంటి గొడవలకు తావివ్వకుండా ప్రశాంతంగా ముగిసేందుకు సహ కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ.క్రిష్ణయ్య, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# డిజే వెంటే జనం

దామచర్ల ఎన్నికల ప్రచారానికి అపూర్వ స్పందన

తెలుగు, వీర మహిళలు హారతులతో స్వాగతం

గజమాలలతో అభిమానాన్ని చాటుతున్న యువత

38, 45, 44, 43 డివిజన్లలో

డిజే రోడ్ షో అదుర్స్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : డిజే వెంటే జనం నడుస్తున్నారు. ఒంగోలులో కూటమి అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్ చేపడుతున్న ఎన్నికల ప్రచారానికి ప్రజలు నుండి అపూర్వ స్పందన లభిస్తోంది. ప్రతీ డివిజన్‌లో ఘన స్వాగతం లభిస్తోంది. సోమవారం ఒంగోలు నగరంలోని 38, 45, 44, 43వ డివిజన్‌లో చేపట్టిన రోడ్ షో అదుర్స్ అనే రీతిలో కొనసాగింది. తెలుగు మహిళలు, వీర మహిళలు హారతులతో స్వాగతం పలికారు. క్రేన్ల ద్వారా గజమాలలు వేస్తూ దామచర్లపై అభిమానాన్ని చాటుతున్నారు. ప్రచార రథంపై జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, బిజేపి అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్‌లతో కలిసి విక్టరీ సింబల్ చూపిస్తూ ముందు సాగుతున్నారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి టిడిపిని గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజేపి నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్దయెత్తున పాల్గొన్నారు.

## కొప్పులరాజుకు పట్టం కట్టండి

### గుడ్లూరులో శ్రీపతి ప్రకాశం బృందం విస్తృత ప్రచారం



కందుకూరు, మేజర్‌న్యూస్: నెల్లూరు పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కొప్పుల రాజుకు పట్టం కట్టాలని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కొప్పుల రాజుతో పాటు కందుకూరు అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి గౌస్ మెయిద్దీన్ విజయాన్ని ఆకాంక్షిస్తూ గుడ్లూరు మండలంలో శ్రీపతి ప్రకాశం బృందం ఇంటింటా పర్యటించింది. సంక్షేమ పథకాలతో కూడిన కరపత్రాలు అందజేస్తూ హస్తం గుర్తుకు ఓటెయ్యాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా శ్రీపతి ప్రకాశం మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని, రాష్ట్రంలో కూడా ఒక నిర్ణయాత్మక శక్తిగా కాంగ్రెస్ పార్టీ అవతరించబోతుందని స్పష్టంగా కనబడుతుందన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, త్వరితగతిన పోలవరం పూర్తి అవ్వాలంటే కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఉంటేనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు దండేల కృష్ణ, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీపతి సతీష్, తమిళనాడు నుంచి వచ్చిన మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు తెలంగాణ నుండి వచ్చిన ఎస్సీ సెల్ నాయకులు రవి చంద్ర రాజు, తెలంగాణ బీసీ సెల్ నాయకులు నరేష్,యువజన కాంగ్రెస్ నాయకులు మిర్యాల పవన్, వివిధ విద్యార్థి సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మండలాన్ని కరువు నివారణ ప్రాంతంగా మార్చే బాధ్యత నాది : గొట్టిపాటి లక్ష్మి




దొనకొండ, మేజర్‌న్యూస్: మండలంను కరువు నివారణ ప్రాంతంగా మార్చే బాధ్యతను నేను తీసుకుంటాను. తాగు, సాగునీటి కష్టాలు తీరుస్తానని తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం దొనకొండ మండలంలోని వద్దిపాడు కలివెలపల్లి, సంగాపురం, వీరేపల్లి, చిలకలపల్లి, నడింపల్లి, అనంతవరం, మంగినపూడి, సిద్ధాయ పాలెం, నారపురెడ్డిపల్లి, బసిరెడ్డిపల్లి, కొచ్చర్లకోట, కట్టకిందపల్లి, పుల్లాయపల్లి, గ్రామాల్లో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వెలుగొండ నీటిని దొనకొండకు తీసుకు వస్తే సాగునీటి కష్టాలు తీరుతాయి ఈ విషయాన్ని తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకి దర్శి ప్రజాగళం సభకువచ్చిన సందర్భంలో నేను విన్నవించాను. అందుకు ఆయన సానుకూలంగా స్పందించారు. కృష్ణా, గోదావరి వృధా జలాలను వాడుకొని వెలుగొండ ప్రాజెక్టును నీటితో నింపి దొనకొండ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తానని దర్శి సభలో మాట ఇచ్చారు. దొనకొండ ప్రాంతాన్ని కరువు ప్రాంతం నుండి నివారించి తాగు సాగునీటి కష్టాలు తీర్చి వలసలు లేకుండా పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పాటు అందించేందుకు మీఆడబిడ్డగా మీఇంటి బిడ్డగా మీ తోబుట్టువుగా మీ అక్కగా మీ చెల్లిగా మీ కుటుంబ సభ్యురాలుగా మీ ముందుకు వచ్చాను నన్ను ఆశీర్వదించండి సైకిల్ గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను ఎంపీ అభ్యర్థిగా మాగుంట శ్రీనివాస్ రెడ్డి గెలిపించాలని ప్రతి ఒక్కరికి పేరుపేరునా వేడుకుంటున్నాను. మండుటెండను సైతం లెక్కచేయకుండా నాకు మద్దతు తెలుపుతూ ఏ గ్రామానికి వెళ్లిన ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని దొనకొండ మండల ప్రజలకు నేను రుణపడి ఉంటాను అన్నారు ఈ కార్యక్రమంలో దొనకొండ మండల టిడిపి, జనసేన, బిజెపినాయకులు, మహిళలు కార్యకర్తలు, అభిమానులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# బాపట్లలో స్పీడ్ పెంచిన సైకిల్...వేగేశన ప్రచార జోరు

బాపట్ల టౌన్ మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల తేదీ దగ్గర పడేకొద్దీ ప్రచారం చివరి దశకు చేరుకుంటోంది.ఈ క్రమంలో తేదేపా కూటమి పార్టీ శ్రేణుల్లో రోజు రోజుకీ ఉత్సాహం తారా స్థాయికి చేరుకుంటోంది. నాలుగు పర్యాయాలు బాపట్ల నియోజకవర్గంలో తెలుగుదేశం విజయం సాధించకపోవడంతో ఈ సారి ఎలాగైనా? భారీ మెజారిటీతో తెలుగు దేశం కూటమి విజయం సాధించాలనే పట్టుదలతో ఇటు నాయకులు, కార్యకర్తలు ప్రచారంలో తమదైన శైలిలో దూసుకుపోతున్నారు. ప్రతి ఒక్కరినీ సైకిల్ గుర్తుకి ఓటెయ్యాలని సైకిల్ గుర్తుకి ఓటేస్తే, తద్వారా భవిష్యత్తులో జరిగే ప్రయోజనాల గురించి ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. యువకులే కాకుండా, వృద్ధులు, మహిళలు కూడా వేగేశన నరేంద్ర వర్మ రాజు కి తమ మద్ధతును తెలుపుతూ ఎండను సైతం లెక్క చెయ్యకుండా రోడ్లపైకొచ్చి ప్రచార కార్యక్రమంలో పాల్గొంటూ పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతున్నారు. అదే విధంగా బాపట్ల నియోజకవర్గ టీడీపి, జనసేన, బీజేపీ ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ రాజు తాను గెలిస్తే, బాపట్ల నియోజకవర్గాన్ని ఏవిధంగా అభివృద్ధి చేస్తానన్న విషయాన్ని ప్రజలకు చెప్తూ, ప్రత్యర్థులపై విమర్శలు చేయకుండా ప్రజా ప్రయోజన రాజకీయాలే ముఖ్యమని అభివృద్ధి కోసమే మాట్లాడుతూ, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, పారదర్శక పాలనే లక్ష్యంగా, బాపట్లను ప్రగతి మార్గంలో నడిపించేందుకు తానేం చేస్తానో చెప్తూ ప్రచారంలో వినూత్న ఒరవడికి తన దైన శైలిలో శ్రీకారం చుట్టారు వేగేశన నరేంద్ర వర్మ. బాపట్ల పట్టణంలోని 34, 29, 28, 27 వార్డుల్లో వేగేశన నరేంద్ర వర్మ విస్తృత ప్రచారం చేశారు. వెళ్లిన ప్రతిచోటా ప్రజలు వేగేశన నరేంద్రవర్మకి బ్రహ్మరథం పట్టారు, మహిళలు మంగళ హారుతులిస్తూ, విజయతిలకాలను దిద్దుతూ వెళ్లిన ప్రతిచోటా ఆయనకు ఘణస్వాగతం పలికారు. వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాల ద్వారా మహిళా సాధికారతే ధ్యేయంగా మహాశక్తి పేరిట తమ ప్రభుత్వం మహిళాభివృద్ధికి చేపట్టబోయే కార్యాచరణ గురించి వివరించారు.స్థానిక సమస్యలపై ఆయన మాట్లాడుతూ తాగునీరు, వీధిలైట్లు, మురుగు కాలువల ప్రక్షాళన, దోమల నివారణ మొదలగు సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పన విషయంలో ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు.సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతి సమస్యను పరిష్కరించడంతో పాటు, యువత భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేందుకు తమ తమ దగ్గర అన్ని ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని వేగేశన యువతలో ధైర్యాన్ని నింపారు. బాపట్ల ప్రాంతం అభివృద్ధి చెందాలంటే? సైకిల్ గుర్తుకి ఓటేసి టీడీపి, బీజేపీ, జనసేన, పార్టీలు బలపరిచిన నరేంద్ర వర్మ రాజు అనే తనను గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సూపర్‌సిక్స్ పథకాలను కుల మతాలకతీతంగా, అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను అందించాలనే ధ్యేయంతో సూపర్ సిక్స్ పథకాలను రూపొందించారని సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పథకాలను అమలు చేసి ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతామని వేగేశన నరేంద్రవర్మ ప్రజలకు హామీ ఇచ్చారు.




చంద్రన్న సూపర్ సిక్స్ పథకాలే కాకుండా ఎన్డీఏ రూపొందించిన మేనిఫెస్టోతో రాష్ట్ర ప్రజల జీవితాల్లో సమూలమైన మార్పులొస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సైకిల్ గుర్తుపై ఓటేసి తనను బాపట్ల ఎమ్మెల్యేగాను, అలాగే బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ టీడీపి, జనసేన, బీజేపీ కూటమి పార్టీలు బలపరిచిన ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణ ప్రసాద్ ని సైకిల్ గుర్తుపై ఓటేసి ఎంపీగా గెలిపించాలని కోరారు. బాపట్ల జనసేన నియోజకవర్గ సమన్వయ కర్త నామన శివన్నారాయణ, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తోట మల్లేశ్వరి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నరాలశెట్టి ప్రకాష్ రావు, సీనియర్ నాయకులు తోట నారాయణ, తెదేపా జనసేన, బీజేపీ కార్యకర్తలు, సంకీర్ణ పార్టీల అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అభివృద్ధి చేసే వారికి ఒక్క అవకాశం ఇవ్వండి

పొదిలి, మేజర్‌న్యూస్: అభివృద్ధి చేసే నాయకులకు ఒక అవకాశం ఇవ్వాలని మాగుంట రాఘవరెడ్డి సతీమణి మాగుంట చందనారెడ్డి, కందుల



నారాయణరెడ్డి సోదరి లక్ష్మీలు కోరారు. సోమవారం స్థానిక ఆరు, 9 వార్డులో వారు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు .ఈ సందర్భంగా టిడిపి పార్ల మెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాస్ రెడ్డిని , మార్కా పురం ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణరెడ్డిలను గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. సైకిల్ గుర్తు ఓటేయాలని కోరారు. కార్యక్రమంలో తెలుగు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆవులూరి ఎలమంద, మాజీ జెడ్పిటిసి కాటూరి పెదబాబు, మండల కన్వీనర్ మీగడ ఓబుల్ రెడ్డి, పట్టణ కన్వీనర్ ముల్లా ఖుద్దూస్, మాజీ సర్పంచ్ స్వర్ణ గీత, మాజీ ఎంపిటీసీ సయ్యద్ ఇమామ్ సాహెబ్ , మహిళా నాయకులు షేక్ షహనాజ్ బేగం, షేక్ మెహరున్నిసా బేగం, సూరి తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత సిఎం జగన్ ది

### ఎన్నికల ప్రచారం లో ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా ,ఐఐసి చైర్మన్ జంకె





పొదిలి రూరల్, మేజర్ న్యూస్: ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చిన ఘనత సిఎం జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని రాష్ట్ర ఐఐఎస్సి చైర్మన్ జంకే వెంకటరెడ్డి,మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా వెంకట రాంబాబులు అన్నారు. సోమవారం మండలంలోని మల్లవరం, కొష్టాలపల్లి, కుంచేపల్లి, కంబాలపాడు గ్రామాల్లో వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ ఐదేళ్ళలో ఇచ్చిన వాగ్దానాలను 100 శాతం అమలు చేసి ఓట్లు అడిగేందుకు జగన్ వస్తే, ప్రజలకు అబద్దపు మాటలు చెప్పి చంద్రబాబు కూటమి అధికారంలోకి వచ్చేందుకు ప్రయత్నిస్తుందని విమర్శించారు. ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఎమ్మెల్యేగా అన్న రాంబాబులను గెలిపిస్తే మార్కాపురం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. ఎన్నికల ప్రచారానికి వచ్చిన జంకె, అన్నాలకు ఆయా గ్రామాల్లో ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు.మహిళలు తిలకం దిద్ది హారతులు ఇచ్చారు. కార్యక్రమంలో మండల కన్వినర్ దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి, జిల్లా కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ సుభాష్ చంద్రబోస్ రెడ్డి, మల్లవరం సర్పంచి రెడ్డి బోయిన సుబ్బయ్య, మాజీ ఎంపిపి కోవెలకుంట్ల నరసింహారావు, మాజీ జెడ్పిటిసి వి సాయిరాజేశ్వరరావు, కాపు సంఘం నాయకులు శ్రావణి వెంకటేశ్వర్లు, నగర పంచాయతీ బీసీ సెల్ అధ్యక్షులు పుల్లగొల్ల శ్రీనివాస్ యాదవ్ , ఎస్సీ సెల్ అధ్యక్షులు మల్లాపురం నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే రాష్ట్రం అభివృద్ధి






పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే నారా చంద్రబాబునాయుడు ఏమవుతుంది తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డి తెలిపారు. మంగళవారం పట్టణంలోని హలో పెట్రోల్ బంకునుండి నటరాజ్ సెంటర్ వరకు మాగుంట, ఎరిక్షన్ బాబు భారీ రోడ్ షోకు భారీ స్పందన కనీవినీ ఎరుగని రీతిలో టీడీపీ కూటమి శ్రేణులు పాల్గొన్నారు. మహిళలు భారీ ఎత్తున పాల్గొని హారతులు, పూల వర్షంతో మాగుంట శ్రీనివాస్ రెడ్డికి ఎరిక్షన్ బాబుకి ఘన స్వాగతం పలికారు. టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎరిక్షన్ బాబు, ఎంపీ అభ్యర్థి మాగుంట అని నినాదాలు చేశారు. ప్రజల స్పందన చూస్తుంటే ఇప్పుడే విజయం సాధించి విజయోత్సవ ర్యాలీ ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు కూటమి అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ ప్రకాశం జిల్లా లోను అలాగే యర్రగొండపాలెం నియోజకవర్గంలోనూ సైకిల్ కి వేగం పెరిగిందని ఇక ఆపడం ఎవరి తరము కాదని మాగుంట అన్నారు. మే 13 నా జరగబోయే ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎంపీగా మాగుంట శ్రీనివాస్ రెడ్డి ని, ఎమ్మెల్యేగా ఎరిక్షన్ బాబు ని, ముఖ్యమంత్రిగా చంద్రబాబు ని గెలిపించుకుందామని పిలుపునిచ్చారు.ఈ భారీ రోషో ఈ కార్యక్రమంలో గ్రామాల ప్రజలు టిడిపి, జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి ముఖ్యమంత్రి ఎంత అవసరమని తెలుగుదేశం పార్టీ యర్రగొండపాలెం కూటమి అభ్యర్థి గూడూరు ఎరిక్షన్ బాబు మండలంలోని గ్రామంలో బాబు సూపర్ సిక్స్ బాబు సూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు పూలమాలతో శాలువాలతో ఘనంగా స్వాగతం పలికారు. మాట్లాడుతూ. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని యువతకు ఉద్యోగం ఉపాధి అవకాశం రావాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని ఆయన అన్నారు. వైఎస్ఆర్సిపి పార్టీ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేకపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు పలు సంక్షేమ పథకాలు నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెడుతున్నారని ఆయన అన్నారు. నారా చంద్రబాబు నాయుడు పెట్టిన సంక్షేమ పథకాలు నిరుద్యోగించి 18 మహిళలకు సంవత్సరాలు దాటిన మహిళలకు 15000 రూపాయలు వందనం కింద పిల్లలకు 15000 రూపాయలు మూడు సిలిండర్లు మహిళలకు మూడు సిలిండర్లు ఉచితంగా ఫ్రీ ఆర్టీసీలో బస్సు చార్జీలు లేకుండా మహిళలకు ఫ్రీ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రతి మహిళలు కార్యకర్తలు అభిమానులు తెలుగుదేశం పార్టీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిని గూడూరి ఎరిక్షన్ బాబుకు సైకిల్ గుర్తుకు ఓటు పార్లమెంటు అభ్యర్థి అభ్యర్థి అయిన మాగుంట శ్రీనివాసరెడ్డి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నాను. మే నెల మే నెలలో 13వ తేదీన ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడుగా పనిచేసి ప్రతి ఓటును వేయించేందుకు కార్యకర్తలు పుట్ చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ఏరువ మల్లికార్జున రెడ్డి బట్టు సుధాకర్ రెడ్డి. రావిక్రింది సుబ్బరత్నం. మాజీ జెడ్పిటిసి జె లక్ష్మయ్య చంటి తెలుగుదేశం పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు తంగిరాల చెన్నారెడ్డి దొడ్డ శేషాద్రి మల్లయ్య తెలుగుదేశం పార్టీ మండల బీసీ సెల్ అధ్యక్షులు కడిమెట్ల శ్రీనివాస్ యాదవ్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు, బాలకృష్ణ, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపితోనే అభివృద్ధి సాధ్యం

దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్ర అభివృద్ధి, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రావాలన్న టిడిపి తోనే సాధ్యం అని దర్శి ఎన్.డి.ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి భర్త డాక్టర్ లలిత్ సాగర్ అన్నారు. దర్శిలోని డాక్టర్ లలిత్ సాగర్ నివాసం వద్ద ముండ్లమూరు మండలం, వేములబండ గ్రామనికి చెందిన 20కుటుంబాలు వైసిపిని వీడి తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి లలిత్ సాగర్ సమక్షంలో తెలుగుదేశం పార్టీ లో చేరారు. ఈ సందర్బంగా డాక్టర్ లలిత్ మాట్లాడుతూ చంద్రబాబు మీద ఉన్నా నమ్మకంతోనే వై.సి.పి నుండి టిడిపిలోకి భారీగా చేరికలు జరుగుతున్నాయి. ఆ గ్రామానికి చెందిన కొనిక



వెంకట్రావు, తిమోను, యలమంద, కొనిక బెంజ్ మెన్, సుబ్బయ్య, ఏబు, సరేజ్, పాలేపోగు మోష, పాలేపోగు రామారావు, పాలేపోగు ఆరోన్, సర్జన్ రావు, ఎండవల్లి ఓబులు - లక్ష్మీ, కొనంకి అచయ్య, కొనంకి సరోజరావు, కొనంకి రాంబాబు, కొనంకి పేతురు, నాగేశ్వర రావు, తదితరులు వేములబండ సర్పంచ్ కోటేశ్వరమ్మ - కొండయ్య, టిడిపి నాయకులు ప్రసాద్, దిరిశాల వెంకట్రావు, దిరిశాల రామకృష్ణ, కర్లెపూడి సుబ్బారావు, కంచుమాటి శ్రీను, దుగ్గినేని శ్రీను, కంచుమాటి కొండలు, దిరిశాల శ్రీను, మామిళ్ళపల్లి శ్రీను ఆధ్వర్యంలో పార్టీలో చేరారు.

## పలువురు టిడిపిలో చేరిక

దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న, అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు కావాలన్న చంద్రబాబుతోనే సాధ్యం అని ఎన్.డి.ఎ కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి భర్త డాక్టర్ లలిత్ సాగర్ అన్నారు.





లలిత్ సాగర్ నివాసం వద్ద దర్శి టౌన్ 12వ వార్డ్ శేషం రమణయ్య, వైసీపీ వార్డ్ ఇంచార్జిహై కోర్ట్ అడ్వాకెట్, శివరాత్రి కోటయ్య, కల్లూరి అనిల్ తదితరులు వైసిపిని వీడి తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి లలిత్ సాగర్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, వైస్ చైర్మన్ గర్నిపూడి స్టివెన్, 12వ వార్డ్ కౌన్సిలర్ నక్క చంద్ర-రంగా, చలమయ్య తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గొట్టిపాటి లక్ష్మి విజయం కోసం బీసీ సాధికార కమిటీలు ప్రచారం

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గం ముండ్లమూరు మండలం మారెళ్ళ గ్రామంలో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి విజయం కోసం బీసీ సాధికార కమిటీలు ప్రచారం నిర్వహించారు. టిడిపితోనే బిసిలకు సాధికారిత వస్తుంది అని బిసి నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా చాత్తాద వైష్ణవ సాధికార కమిటీ స్టేట్ మెంబర్ టి.లక్ష్మి నారాయణ బాబు, టీడీపీ రజక సాధికార కమిటీ దర్శి నియోజవర్గ కన్వీనర్ పూరిమెట్ల యల్లయ్య, విశ్వబ్రాహ్మణ దర్శి నియోజకవర్గ సాధికార కమిటీ కన్వీనర్ జనార్ధనాచారి పాల్గొన్నారు.



## టైలర్స్ మద్దతు గొట్టిపాటి లక్ష్మికే

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి టౌన్ టైలర్స్ మద్దతు దర్శి ఎన్.డి.ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మికేనని తెలిపారు. దర్శి నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి భర్త కడియాల లలిత్ సాగర్, మాజీ ఎమెల్యే నారపు శెట్టి పాపారావు, నగర మేయర్ నారపుశెట్టి పిచ్చయ్య సమక్షంలో దర్శి టైలర్స్ ఆర్థిక సమస్యలను తెలియజేశారు. గొట్టిపాటి లక్ష్మికి టైలర్స్ పూర్తి మద్దతును ప్రకటించారు. ఇందుకుగాను గొట్టిపాటి లక్ష్మి దర్శి టైలర్స్‌కు ఎల్లవేళలా అండగా ఉంటామని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో దర్శి టైలర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



